

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	585.90 (300.0315)	3,05,553	2,93,982
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.50 (4.04)	15,643	15,643
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.519 (37.6826)	2,55,688	3,10,060

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220



యూరియా వినియోగం పెరిగింది

జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో పంటల సాగులో యూరియా అవసరం పెరిగింది. ఒకేసారి పత్తితో పాటు వరి పంటకు వినియోగం పెరగడంతో అవసరాలకు అనుగుణంగా జిల్లాకు యూరియాను తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా సరిపడా సరఫరా కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం కోరిన విధంగా రాష్ట్రంతోపాటు జిల్లాకు కూడా సరఫరా కావాల్సిన ఉండగా, అందుకు భిన్నంగా కేంద్రం నుంచి యూరియా సరఫరా కావడం లేదు.
- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

» ఒకేసారి పత్తి, వరికి పెద్ద మొత్తంలో వినియోగం » జిల్లాలో ప్రస్తుతం 2,600మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు » నానో యూరియాపై రైతులకు అవగాహన

రాష్ట్రంలో అత్యధికంగా జిల్లా కోసం యూరియా ఇండెంట్ పెట్టి అధికంగా తెప్పించినట్లు జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో యూరియా అవసరం పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల కావడంతో పాటు అంతకుముందే ఆయకట్టు కింద బోరు బావుల కింద పెద్ద మొత్తంలో రైతులు నార్లు పోశారు. అనుకున్న మేరకు నాగార్జునసాగర్ నుంచి ఎడమ కాల్వకు నీటి విడుదల చేయడంతో ఒక్కసారిగా యూరియా వినియోగం పెరిగింది. దీంతోపాటు నాన్ ఆయకట్టు కింద కూడా వర్షాలతో వరి నాట్లు జోరందుకున్నాయి. ఏకకాలంలో పత్తి, వరికి వినియోగం పెరగడంతో రైతులు యూరియాకోసం ఎగబడుతున్నారు.

భారీగా పెరిగిన పంటల విస్తీర్ణం...

జిల్లా వ్యాప్తంగా పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. జూన్ జూలై మాసంలో పెద్దగా వర్షాలు లేకపోవడంతో పంటల విస్తీర్ణంపై సందిగ్ధం ఏర్పడింది. అయితే ఆగస్టులో వరుస వర్షాలతో పంటల విస్తీర్ణం పెరిగింది. జిల్లాలో 5.57లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. గత ఏడాదికంటే ఈసారి 11వేల ఎకరాల్లో పత్తి విస్తీర్ణం పెరిగింది. జిల్లా వ్యాప్తంగా 3.37లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయి. మరో 1.20లక్షల ఎకరాల్లో నెలాఖరులోగా నాట్లు పూర్తికానున్నాయి. ప్రస్తుత సీజన్‌లో యూరియా 70వేల మెట్రిక్ టన్నులు అవసరమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. వాస్తవానికి సెప్టెంబరు మాసం వరకు వానకాలం పంటకు సంబంధించి ఏటా ఇండెంట్ పెడతారు. కాగా, ఈ సారి ఇతర జిల్లాల కంటే నల్లగొండకు అత్యధికంగా యూరియా సరఫరా అయినట్లు సమాచారం. జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా ఇండెంట్ పెట్టడంతో ఆగస్టు రెండోవారం నాటికే జిల్లాకు 44వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. మరో 26వేల మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబరు వరకు సరఫరాకానుంది. రెండు రోజుల్లో 1,000 మెట్రిక్ టన్నుల యూరియా రానుండగా, నెలాఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి కానుంది. అందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 21వేల మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబరు మాసం అవసరాలకు అనుగుణంగా తెప్పించనున్నారు.

నానో యూరియాపై రైతులకు అవగాహన

జిల్లాలో సాధారణ యూరియాతో పాటు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ద్రవ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభం. అంతేగాక రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారీ చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40శాతం

- మిగతా 8వ పేజీలో...



26గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల

● ఎనిమిది గేట్ల నుంచి మూసీ నీటి విడుదల

నాగార్జునసాగర్, కేతేపల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనుంచి వరద రాక పోటెత్తింది. ఈ సీజన్‌లో మూడు లక్షల పైచిలుకు వరద రావడం ఇదే మొదటిసారి. దీంతో సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, సోమవారం సాయంత్రానికి 585.90 అడుగులుగా (300.0315టీఎంసీలు) నమోదైంది. హైదరాబాద్ నగరంలో కురిసిన వర్షానికి సోమవారం మూసీ రిజర్వాయర్‌కు మరోసారి వరద పెరిగింది. సోమవారం సాయంత్రానికి 15643.17 క్యూసెక్కులుగా ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 15,442.28క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 7

క్రీడలతో సమదృష్టి సాధ్యం



● గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారు
● బీసీసీఐ మాజీ సెలక్టర్ ఎంఎస్కే ప్రసాద్ 6

బాధితులకు సత్వర న్యాయం జరగాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 38మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నేరుగా వారితో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం ఫోన్‌ల్లో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఫిర్యాదుదారులు నేరుగా పోలీస్‌స్టేషన్ ఎస్పీ కార్యాలయానికి రావాలని సూచించారు.

యుద్ధవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న



పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మొట్టమొదటి తెలంగాణ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తండు సైదులుగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సీపీఎం జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్యగౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని సోమవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని 11వ వార్డు కతాల్‌గూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, బహుజన రాజ్యాధికారం కోసం కలిసి పనిచేయాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా, మండలకేంద్రాల్లోనూ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చెట్ల వెంకటేశం, మాజీ సర్పంచులు గుజ్జుల జనార్దన్‌రెడ్డి, అయితగోని యాదయ్య, అయితగోని జనార్దన్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు దండేపల్లి సత్తయ్య, కంకణాల నాగిరెడ్డి, పజ్జూరి ప్రదీప్‌గౌడ్, కోశాధికారి దండెంపల్లి అనిల్‌గౌడ్, ఐతేగోని స్వామిగౌడ్, కారింగ్ నరేష్‌గౌడ్, పజ్జూరి అంజయ్య, పజ్జూరి సాయిలు, పాలకూరి యాదగిరి పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండటౌన్,ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి):ఆదివాసి హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్, కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24న వరంగల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సాంఘిక వేదిక ఉమ్మడి జిల్లా సమన్వయకర్త సీహెచ్ సుధాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ప్రజాసంఘాల వేదిక నాయకుడు బొట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో బహిరంగసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశంలో ఆదివాసులు జీవించే హక్కును పూర్తిగా హరిస్తున్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం ప్రమాదకరమైన ఫాసిస్టు పాలనకు తెరలేపిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఇందూరు సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరసింహ, దాడి భాస్కర్‌రెడ్డి, అరుణ జ్యోతి, బేబీ రాణి, రామయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మర్రిగూడ, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిక్షణకు కృషిచేయాలని ప్రొఫెసర్ కుంభం పురుషోత్తంరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. 'పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం' అనే అంశాలపై శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ మెరుగుపడాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా పాఠశాలలు కృషి చేయాలన్నారు. పాఠశాల గ్రంథాలయానికి రూ.15వేలు విరాళం అందజేశారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

దేవరకొండలో వైభవంగా స్వర్ణరథ ప్రారంభోత్సవ పూజలు ప్రారంభం



అయ్యప్పస్వామి దేవాలయం నుంచి ఊరేగింపు వెళుతున్న స్వర్ణరథం



పూజల్లో పాల్గొన్న బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండ వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో స్వర్ణరథ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆది, సోమవారాలలో దేవాలయ ప్రాంగణంలో స్వర్ణరథ కమిటీ ఆధ్వర్యంలో 50 హోమ గుండాలలో 250 మంది దంపతులతో పాల్గొన్నారు. సాయంత్రం మొదటగా వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అయ్యప్పస్వామి దేవాలయానికి చేరుకొని అయ్యప్పస్వామిని దర్శించుకొని పూజలు చేసి వేదమంత్రాలతో స్వర్ణ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండలో వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ నిర్వాహకులు భక్తి, భావంతో దేవాలయాన్ని నిర్మించుకొని శిల్పకళ నైపుణ్యంతో బంగారు పూతతో స్వర్ణ రథాన్ని ప్రారంచడం అభినందనీయమన్నారు.

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

భక్తి కీర్తనలు, భారీ ఊరేగింపు మధ్య దేవరకొండలో కొనసాగిన స్వర్ణరథ ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన స్వర్ణరథం ఊరేగింపు వేలాది మంది భక్తులు, మంగళవాయిద్యాలు, సంకీర్తనలు మధ్య భక్తి, భావంతో మీనాక్షిసెంటర్, బస్టాండ్, కొండల్‌రావు బంగ్లా మీదుగా భారీ పోలీస్‌బందోబస్తు మధ్య రథయాత్ర వాసవికన్యకాపరమేశ్వరి దేవాలయానికి రాత్రికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో స్వర్ణరథ నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పానగంటి మల్లయ్య, వనపర్తి మురళి, కోశాధికారి వాస వెంకటేశ్వర్లు, కార్య నిర్వాహక కార్యదర్శి రాచమళ్ల వెంకటేశ్వర్లు, మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, చీదెళ్ల వెంకటేశ్వర్లు, కొత్త సుబ్బారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్‌యాదవ్, ఏటి కృష్ణ, గుండాల అంజయ్యయాదవ్, వస్కుల సుధాకర్, నీల బుచ్చయ్య, గుడ్డేటి జంగయ్య, అయ్యప్పస్వామి దేవాలయ గురుస్వామి చంద్రమౌళి స్వామి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టిసారించాలి



వినతిపత్రాలు తీసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ (కలెక్టరేట్), కట్టంగూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకొని, అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కుక్కల బెడద అధికంగా ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, పారిశుధ్యంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. మొత్తం 69 ఫిర్యాదులు రాగా, అందులో రెవెన్యూశాఖకు చెందినవి 37 ఉన్నాయి. ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామోత్సవ్ క్రీడల వాల్‌పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా, జిల్లా కేంద్రంలోని ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ మొక్క నాటారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆమె వెంట జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి ఉన్నారు. కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. అన్నం మెత్తగా ఉండటాన్ని పరిశీలించి సరిగా వండాలని సూచించారు. కచ్చితంగా మెనూ పాటించాలని ఆదేశించారు. వంటగది, డైనింగ్‌హాల్‌కు ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, ఉన్నారు.

న్యాయం చేయండి



మా గ్రామంలో సర్వే నెంబర్ 43లో నాకు 4.15 ఎకరాల భూమి ఉంది. 1968లో ఎస్సారెస్పీ కాల్వల కోసం 3.15ఎకరాల పొలం కోల్పోయా. అధికారులు చేసిన తప్పిదంతో కేవలం పదిన్నర గుంటల భూమి కోల్పోయినట్లు రికార్డుల్లో నమోదైంది. దీనిపై కొంతకాలంగా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం జారీ చేసిన అవార్డు కాపీని చూపించారు. కోర్టును ఆశ్రయించాలని అధికారులు సలహాలు ఇస్తున్నారు. చేయని తప్పుకు నేనెందుకు కోర్టుకు వెళ్లాలి. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించి తగిన న్యాయం చేయాలి.
- జి.అంజిరెడ్డి, వీర్లపాలెం, దామరచర్ల

ఎఫ్‌ఆర్‌ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి



ధర్నాలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ (కలెక్టరేట్), ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకునే సందర్భంగా పోషణ ట్రాకర్ యాప్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన ఫేస్ క్యాప్చర్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీడబ్ల్యూవో కృష్ణవేణిలకు వినతి పత్రాలు అందజేశారు. ఐసీడీఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు పేద ప్రజలకు తీవ్రమైన కష్టం కలు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, బొంద పార్వతి, విజయలక్ష్మీ, మణెమ్మ, ప్రమీల, సరిత, దాడి అరుణ, పద్మ, జ్యోతి, చంద్రమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సన్నిహిత బోధన జరగాలి

టీఎల్ఎంతో విద్యార్థులకు ఉపయోగం



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): టీఎల్ఎం (టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్)తో వెనకబడిన విద్యార్థులు చదువులో రాణిస్తారని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో టీఎల్ఎం మేళాను ప్రారంభించారు. పెద్దవూర, వెల్మగూడెం, పులిచర్ల, చలకుర్తి, నాగార్జున సాగర్ కాంప్లెక్స్ పరిధిలో 39 ప్రాథమిక పాఠశాలలు, మూడు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు కాస్ట్ మెటీరియల్స్‌తో విద్యార్థులకు విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు గణితం, తెలుగు, ఆంగ్లం, ఈవీఎస్ సబ్జెక్టుల్లో ఈ పరికరాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తే నిష్ణాతులవుతారన్నారు. కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, పబ్బు యాదగిరిగౌడ్, ఊరె వెంకన్న, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● *డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి*



చిట్యాల మండలం ఉరుమడ్లలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి

చిట్యాలరూరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్లలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు బోయ రాములు, ఉయ్యాల మల్లేష్, బోయ లక్ష్మయ్య, జన్నపాల యాదదయ్య, వసుకుల శంకర్, జన్నపాల రాంబాబు, వడ్డెపల్లి ప్రభాకర్, మర్రి విజయ్ అమిత్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతోందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, నివాసాలకు 200ల యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోందన్నారు. దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల రైతుల రుణాలను మాఫీ చేశారని, పెట్టుబడి సాయాన్ని అందించారని ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10లక్షల వరకు పెంచారని ఇవే కాకుండా మరెన్నో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, జన్నపాల శ్రీను, కురుపటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో సమదృష్టి సాధ్యం

● గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభగల క్రీడాకారులు
● సౌకర్యాలు లేకనే క్రీడల్లో వెనుకబాటు
● బీసీసీఐ మాజీ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్


అతిథితో కాసేపు

విద్యార్థి దశలో క్రీడలు ఎంతో ముఖ్యం. చదువుతో పాటు క్రీడాలకు ప్రాధాన్యమివ్వాలి. తద్వారా పిల్లలు ధృడంగా తయారవుతారు. ఒకప్పుడు క్రీడలకు విద్యా సంస్థల్లో ప్రాధాన్యమిచ్చేవారు. గెలుపోటములను సమానంగా తీసుకునే శక్తి ఒక్క క్రీడాకారుడికి ఉంటుంది. అది కూడా క్రీడల ద్వారానే అబ్బుతుందని భారత క్రికెట్ జట్టు మాజీ సెలక్టర్, క్రికెట్ జట్టు మాజీ సభ్యుడు ఎంఎస్‌కే ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)

ప్రస్తుతం ప్రతి ఒక్కరూ విద్యకు మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారు. దానితో పాటే క్రీడలకు సమప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే పిల్లలు ధృడంగా మారడంతో మానసిక ఉల్లాసంతో ఉత్సాహంగా ఉంటారు. పిల్లలకు ఇష్టమైన క్రీడల్లో రాణిస్తే వారు ఆరోగ్యంగా ఉండటంతో పాటు బలమైన ఆరోగ్యకర సమాజమూ నిర్మితమవుతుంది. క్రీడలు లేకపోతే బాల్యం, విద్య కోల్పోయే ప్రమాదముంది.

గెలుపోటములపై సమాన దృక్పథం క్రీడల్లోనే

పోటీల్లో పాల్గొనే వారందరికీ మెడల్స్ రావు. అయినా క్రీడాకారుడికి మెడల్స్ ముఖ్యం కాదు. ఆడిన ప్రతి ఒక్కరికీ మెడల్స్ రావు. కానీ జీవితంలో గెలుపు, ఓటములను నేర్పుతాయి. దీంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకునే శక్తి సమకూరుతుంది. జీవితంలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకునే శక్తి ఒక క్రీడలకు మాత్రమే ఉంది.

గ్రామాల్లో సరైన సౌకర్యాలు లేకనే

క్రీడలు పట్టణాలకే పరిమితం కాకూడదు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉంటారు. వారు రాణించేందుకు సరైన సౌకర్యాలు లేక వెలుగులోకి రావడం లేదు. అలాంటి వారిని గుర్తించి వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు చర్యలు చేపట్టాం.

కష్టపడి ఎదిగిన వారిలో సిరాజ్ ఒకరు

ప్రతి ఒక్క క్రికెటర్ ఇండియా టీమ్‌కు ఆడలేరు. అందులో అత్యంత మెరుగైన ప్రతిభ కలిగిన వారు మాత్రమే జట్టుకు ఎంపికవుతారు. ఇండియా టీమ్‌కు ఆడకపోయినా ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఇండియా టీమ్‌కు ఆడుతున్న ఎంతోమంది క్రికెటర్లు ఎంతో కష్టపడి ఎంపికైన వారే. అందులో పేసర్ మహ్మద్‌సిరాజ్ ఒకరు. క్రీడా పోటీలతో భవిష్యత్‌ను బాగు చేసుకోవచ్చు. ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదు.

కొత్తవారికి ఐపీఎల్ వేదిక

ఐపీఎల్ ఎంతోమంది క్రీడాకారులను వెలుగులోకి తెచ్చింది. అక్కడే చాలామంది ప్రతిభను కనబరిచి భారత జట్టుకు ఎంపికవుతున్నారు. 13ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ ద్వారానే వెలుగులోకి వచ్చాడు. ఇందుకు ఐపీఎల్ నిర్వాహకులు, రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లు, వివిధ ఐపీఎల్ క్రికెట్ జట్ల ఫ్రాంఛైజీలకు కృతజ్ఞతలు. క్రీడాకారులు వెలుగులోకి రావడంతో పాటు ఐపీఎల్ ద్వారా బీసీసీఐకి కూడా ఆదాయం సమకూరుతోంది.

క్రికెట్ అకాడమీల ఏర్పాటు

క్రీడా నైపుణ్యం కలిగిన గ్రామీణ, పట్టణాల్లోని క్రికెటర్లకు శిక్షణ ఇచ్చేందుకు క్రికెట్ అకాడమీలను ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే హైదరాబాద్‌లో మూడు, గుంటూరు సమీపంలోని నంబూరులో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి, ప్రస్తుతం సూర్యాపేటలో ఒక అకాడమీని ఏర్పాటుచేశాం. అంతేకాకుండా తెలుగువారి కోసం అమెరికాలో కూడా క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నాం. మా అకాడమీలో విద్యతో పాటు క్రికెట్‌కు ప్రాధాన్యమిస్తాం. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే విషయంలో ప్రజలు, ప్రభుత్వం భాగస్వాములు కావాలి. అకాడమీలను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే వారిని ప్రభుత్వాలు ప్రోత్సహించాలి.

పక్షం రోజుల్లో తలకిందులు

» 15 రోజుల క్రితం వరకు అనావృష్టి, ఇప్పుడు అతివృష్టి
» వరుస వర్షాలతో జాలు వారుతున్న పత్తి, కంది, మెట్టపంటలు


మోత్కూరులో జాలువారిన కంది చేను

మోత్కూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పక్షం రోజుల్లో సాగు పరిస్థితులు తారుమారయ్యాయి. 15 రోజుల కింది వరకు అనావృష్టి ఉండగా ఇప్పుడు అతివృష్టి నెలకొంది. వానాకాలం సీజన్ ప్రారంభంలో వర్షాలు లేక రైతులు నానా ఇబ్బంది పడ్డారు. పలుచోట్ల వరుణ దేవుడి కరుణ కోసం కప్పకాముడు ఆడారు. వరద పాశం తిన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అయినా వర్షాలు కురియక ఆశించిన స్థాయిలో వరి నాట్లు వేయలేదు. రెండున్నర మాసాల్లో మూడు అడుగుల ఎత్తు పెరగాల్సిన పత్తి, కంది తదితర మెట్ట పంటల చేను ఒక్క అడుగు ఎత్తు మాత్రమే పెరిగాయి. పంగ (కొమ్మలు) తేలలేదు. మొక్కలు ఎదగకుండానే పత్తి చేను పూతకొచ్చింది. ఈ సారి దిగుబడులు అంతంత మాత్రంగా ఉంటాయని రైతులు దిగాలు పడుతున్న పడ్డారు. అయితే ఈ నెల 7 నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా, చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరుతోంది. బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఈ వానాకాలం సాగుకు నీటి కొరత తీరిందని రైతులు కొంత ఊరట చెందగా, వారం రోజుల నుంచి వరుసగా రోజూ కురుస్తున్న వర్షాలతో మెట్ట పంటలు దెబ్బతింటున్నాయి. దీంతో రైతుల్లో మళ్లీ ఆందోళన పెరిగింది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో...

యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం ఇప్పటి వరకు 2,06,523 ఎకరాల్లో వరి, 1,07,710 ఎకరాల్లో పత్తి, 3,037 ఎకరాల్లో కంది, 3,274 ఎకరాల్లో ఇతర మెట్ట పంటలు సాగు చేశారు.

జాలు వారుతున్న పత్తి, కంది చేలు

వారం రోజులుగా ప్రతిరోజూ వర్షం కురుస్తుండటంతో పత్తి, కంది చేన్లలో నేల తడారక జాలువారుతున్నాయి. అప్పుడు వర్షాలు లేక చేలు ఎదగలేదని, ఇప్పుడు రోజూ కురుస్తున్న వర్షాలతో పత్తి చేలల్లో పూత, గూడ(పిందె) రాలుతుందని రైతులు తెలిపారు. చేను కూడా ఎత్తు పెరగపోవడంతో భారీ వర్షాలకు పత్తి మొక్కలు నేలవాలుతున్నాయని తెలిపారు. వర్షాలకు తెగుళ్ల బెడత పెరుగుతోంది. నేల ఆరక జాలు వారడంతో జాజు రోగం సోకే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో పత్తి రెండు, మూడు సార్లు ఏరుకున్నాక జాజు రోగం వచ్చేదని, ఇప్పుడు పత్తి ఏరడం ప్రారంభించక ముందే జాజు రోగం వచ్చేలా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు కంది మొక్కలు కూడా జాలుపట్టి కుళ్లి పోతున్నాయంటున్నారు.

పూత, పిందె, ఆకు రాలింది



నాలుగు ఎకరాల్లో పత్తి పంట వేశా. వర్షాలు లేక విత్తిన విత్తనాలు మొలకెత్తక రెండు సార్లు విత్తాను. మొలకెత్తాక కూడా సరైన వర్షాలు లేక చేను ఎత్తు పెరగలేదు. పూత, పిందె వచ్చింది. సుమారు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టా. ఇప్పుడు రోజూ వర్షం కురుస్తుండటంతో పత్తి చేను జాలువారి పూత, పిందె,ఆకు రాల్చింది. ఏంచేయాల్లో తోచడం లేదు.

- బండి నాగరాజు, పత్తి రైతు, లక్ష్మీదేవికాల్వ

నీరు తీసివేసి, పోషకాలు అందించాలి



వర్షాలు అధికంగా కురుస్తున్నందున పత్తి చేన్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పత్తి మొక్కలకు తగిన పోషకాలు అందించేందుకు 19-19-19 లేదా 13-0-45 లీటర్‌కు 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కలిపి భూమిలో మొక్కకు నాలుగు అంగుళాల దూరంలో వేయాలి. పత్తి చేనులో గుంపులు, గుంపులుగా మొక్కలు ఎండిపోవడం గమనిస్తే అది వేరుకుళ్లుగా భావించి మొక్కల మొదట్లో చుట్టూ వేరు బాగా తడిసేట్టుగా లీటర్ నీటికి 2.5గ్రాముల కార్బండిజం ప్లస్ మ్యాన్కోజెబ్ కల్పిన మిశ్రమం లేదా మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ పిచికారీ చేయాలి.

- వీ.కీర్తి, ఎంఏవో, మోత్కూరు

బీఎస్ఎన్ఎల్ కేబుల్ చోరీ కేసులో ఇద్దరి అరెస్టు



విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కొత్తపల్లి నర్సింహ

సూర్యాపేట క్రైం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : జల్సాల కోసం బీఎస్ఎన్ఎల్ టవర్ల వద్ద ఉండే రేడియో ఫ్రీక్వెన్సీ కేబుల్‌ను చోరీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సూర్యాపేట జిల్లా మునగాల పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.75లక్షల నగదు, 270 మీటర్ల రేడియో ఫ్రీక్వెన్సీ కేబుల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించి మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడు. సోమవారం కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ కొత్తపల్లి నర్సింహ జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. కొన్ని నెలలుగా మునగాల, నడిగూడెం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని బీఎస్ఎన్ఎల్ టవర్లకు సంబంధించిన రేడియో ఫ్రీక్వెన్సీ కేబుల్ చోరీకి గురవుతున్నాయని బీఎస్ఎన్ఎల్ అధికారులు నడిగూడెం, మునగాల పోలీసులకు ఫిర్యాదుచేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దీంతో పాటు కేసు దర్యాప్తులో భాగంగా నడిగూడెం, మునగాల మండలాల పరిధిలోని ప్రజలను అప్రమత్తం చేశారు. కొత్త వ్యక్తులు బీఎస్ఎన్ఎల్ టవర్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సాగునీటి కాల్వల వెంట కనిపిస్తే విధిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. దీంతో ఈ నెల 18న మునగాల మండలం ఆకుపాముల సమీపంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర ఇద్దరు వ్యక్తులు సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో అక్కడకి చేరుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాడు. వారిని ప్రశ్నించగా సరైన సమాధానం రాకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించారు. విచారణలో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి మండలం రాజపురం గ్రామానికి చెందిన, ప్రస్తుతం కోదాడ సమీపంలోని బాలాజీనగర్‌లో ఉంటున్న కారు మెకానిక్‌గా పని చేసే మహంకాళి శ్రీనాథ్, రాజపురం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే బుడుపుల వంశీకృష్ణలుగా గుర్తించారు. వీరితో పాటు కోదాడలోని బాలాజీనగర్‌కు చెందిన ఎలక్ట్రీషియన్‌గా పనిచేసే చలిగంటి శ్రవణ్‌కుమార్‌తో కలిసి కొన్నినెలలుగా మునగాల, నడిగూడెం, కోదాడ పట్టణం, హాలియా, మిర్యాలగూడ, గరిడేపల్లి, హుజూర్‌నగర్, చిలుకూరు, నేలకొండపల్లి ప్రాంతాల్లో నిఘా లేని బీఎస్ఎన్ఎల్ టవర్ల వద్ద రేడియో ఫ్రీక్వెన్సీ కేబుల్‌ను చోరీ చేస్తున్నారు. కేబుల్‌ను కాల్చి అందులోని కాపర్‌ను హైదరాబాద్‌లోని వివిధ గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నట్లు అంగీకరించారు. ఇప్పటివరకు 9 పర్యాయాలు చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఆకుపాముల బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద చోరీ చేద్దామని రెక్కీ నిర్వహిస్తున్నట్లు ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు. దీంతో వారు ప్రయాణిస్తున్న కారును తనిఖీచేయగా అందులో రూ.2.75లక్షల నగదు, 270 మీటర్ల రేడియో ఫ్రీక్వెన్సీ కేబుల్ లభించిందన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని మహంకాళి శ్రీనాథ్, వంశీకృష్ణ, శ్రవణ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీనాథ్, వంశీకృష్ణలను కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నామని శ్రవణ్‌కుమార్ పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు. పరారీలో ఉన్న శ్రవణ్‌కుమార్‌కు గతంలో బీఎస్ఎన్ఎల్ టవర్స్ వద్ద పనిచేసిన అనుభవం ఉందని, అతడిపై గతంలో నాలుగు చోరీ కేసులు ఉన్నాయన్నారు. బీఎస్ఎన్ఎల్ టవర్ల వద్ద చోరీకి పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకున్న మునగాల పోలీసులను ఎస్పీ అభినందించారు. సమావేశంలో మునగాల సీఐ రామక్రిష్ణారెడ్డి, ఎస్‌బీఐ రామారావు, మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఇవ్వాలంటే డబ్బులివ్వాల్సిందే

లబ్ధిదారుడితో పంచాయతీ కార్యదర్శి ఆడియో వైరల్

పాలకవీడు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు రావాలంటే లంచం ఇవ్వాలని ఓ లబ్ధిదారుడిని గ్రామ కార్యదర్శి డిమాండ్ చేస్తున్న ఆడియో చర్చనీయాంశమైంది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోని పాలకవీడు వాట్సప్ గ్రూపులో సోమవారం ఇందుకు సంబంధించిన ఆడియో వైరల్ అయింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ ఇందిరమ్మ ఇళ్ల పైలట్ గ్రామంగా ఎంపికైంది. గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి 300మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. రెండు నెలల క్రితం ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించగా కొన్ని ఇళ్లు పునాదుల దశకు, మరికొన్ని స్లాబ్ వరకు వచ్చాయి. ఇప్పటివరకు పూర్తైయిన ఓ ఇంటి నిర్మాణానికి బిల్లులు రావాలంటే రెండు దఫాలుగా రూ.15వేలు ఇవ్వాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారుడితో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో వాట్సప్ గ్రూపులో రావటంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఆ గ్రామ కార్యదర్శి వెంకట్‌ను వివరణ కోరగా లబ్ధిదారుడితో మాట్లాడిన సందర్భంలో తాను అయోమయంలో ఉన్నానని, ఏం మాట్లాడానో తెలియదన్నారు. ఈ ఘటనపై పాలకవీడు ఎంపీడీవో లక్ష్మిని వివరణ కోరగా, ఆ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. విచారణకు ఆదేశించామని, ఆడియో నిజమని తేలితే పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కబేళాకు తరలిస్తున్న పశువుల పట్టివేత

కోదాడ రూరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : కబేళాకు తరలిస్తున్న పశువులను సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజమండ్రి సమీపంలోని జక్కంపూడి పశువుల సంత నుంచి 32 గేదెలను హైదరాబాద్‌కు ఆదివారం రాత్రి తరలిస్తున్నారు. మండలంలోని నల్లబండగూడెం పంచాయతీ పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు వాహనాల తనిఖీలో భాగంగా గుర్తించి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. డీసీఎం డ్రైవర్ ఎర్రంశెట్టి సాయి, హేమంత్‌రాజుకుమార్, ఎలమంచిలి రాంబాబు, పశువుల కొనుగోలు దారుడు శ్రీను, డీసీఎం యజమాని దేవీలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శిథిల భవనం.. వర్షం వస్తే భయం



శిథిలావస్థకు చేరిన దేవరకొండలోని ఆర్డీవో కార్యాలయం. ధ్వంసమైన కార్యాలయ సీలింగ్

నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్‌లో వర్షం పడిందంటే ప్రభుత్వ కార్యాలయాలు కురుస్తున్నాయి. 2013లో అప్పటి పట్టు పరిశ్రమ కార్యాలయానికి తాత్కాలిక మరమ్మతులు చేసి ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ భవనం 50 ఏళ్ల నాటిది కావడంతో పాటు పెచ్చులు ఊడి కురుస్తోంది. దీంతో ఉద్యోగులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిజాం కాలంలో వందేళ్ల కిందట గచ్చు గోడలతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం పరిస్థితి అంతంతమాత్రమే. పైకప్పు పెచ్చులు రాలుతూ కురుస్తోంది. దీంతో గదుల్లోని రికార్డులు, రికార్డులు, వర్షాలకు తడిచే పరిస్థితి నెలకొంది. కొంతకాలంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. వర్షం వస్తే ఎప్పుడు కూలుతుందోనని ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)



తహసీల్దార్ కార్యాలయంలోని ఏళ్ల నాటి రికార్డులు, శిథిలావస్థకు చేరిన నిజాం కాలం నాటి భవనం

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి


భూక్య సుజాత(ఫైల్)

రాజాపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడెంలో సోమవారం అనుమానాస్పదంగా మహిళ మృతి చెందింది. ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన బూక్యా అమ్రు కూలీ పనులు చేస్తూ జీవనం గడుపుతున్నాడు. అతడికి అదే గ్రామానికి చెందిన బూక్యా సుజాత(36)తో వివాహం కాగా వారికి ముగ్గురు సంతానం. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. దీంతో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. అయినప్పటికీ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. రోజు మాదిరే నిద్రిస్తున్న సమయంలో ఆదివారం రాత్రి అమ్రు తన కుమారుడు రాకేష్ వద్దకు వచ్చి మీ అమ్మ సుజాత మాట్లాడటం లేదన్నాడు. కుమారుడు రాకేష్, గ్రామస్థులు సుజాతను రాజాపేటకు తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందింది. అనుమానాస్పదంగా మృతి చెందడంపై సుజాత తల్లి పింప్లీ ఫిర్యాదు చేసిందని ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని సోమవారం యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాసనాయుడు, సీఐ శంకర్‌గౌడ్ సందర్శించి, క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరిస్తున్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు


నవీన్(ఫైల్)

వలిగొండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు కాల్వలో పడి గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి నవీన్(25) స్థానికంగా పనులు చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్నాడు. సోమవారం అదే గ్రామానికి చెందిన మరో 10మంది యువకులతో కలిసి చేపలు పట్టేందుకు వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి వచ్చారు. ఆ గ్రామంలోని ఊరు చివరన బ్రాహ్మణచెరువు నుంచి నర్సయ్యగూడెం వెళ్లే గ్రామాల మధ్యన ఓ కాల్వ ఉంది. ఈ కాల్వలో చేపలు పడుతుండగా అందులో పడి గల్లంతయ్యాడు. యువకుడి కోసం పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కతో గాలింపు చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది. గాలింపు చర్యలను సోమవారం రాత్రి డీసీపీ అక్షాంశ్‌యాదవ్, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు.

పర్యావరణ పరిరక్షణ

లక్ష్యంగా స్టీల్ బ్యాంక్

● విశ్రాంత ఉపాధ్యాయుడు పురుషోత్తంరెడ్డి వినూత్న యత్నం


స్టీల్ సామాగ్రిని అందజేస్తున్న పురుషోత్తంరెడ్డి

భువనగిరి టౌన్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): విందుల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కోటెడ్ భోజనం, టిఫిన్ ప్లేట్లు, ప్లాస్టిక్ స్వీట్ కప్స్, స్పూన్స్, వాటర్ గ్లాస్‌లు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. చిన్న పాటి విందులు, వినోదాలు జరిగినా ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం తప్పనిసరి అవుతున్న పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతగా యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వెళ్ళంకి పురుషోత్తంరెడ్డి వినూత్న రీతిలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు తన తండ్రి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం రూ.50 వేల విలువైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కప్పులు, స్పూన్స్ తదితర సామాగ్రిని స్వచ్ఛందంగా కాలనీలోని కమ్యూనిటీ హాల్‌కు ఆదివారం అందజేశారు. ఇక నుంచి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించే కార్యక్రమాలలో భోజనాలకు స్టీల్ సామాగ్రిని ఉచితంగా వినియోగించి పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ రహిత కాలనీ ప్రయత్నాలకు సహకరించాలని ఆయన కోరారు. స్టీల్ బ్యాంక్ ఏర్పాటుచేసిన పురుషోత్తంరెడ్డిని కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు బీ లక్ష్మారెడ్డి, రఘుపతి, ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్యతో పాటు కాలనీ వాసులు అభినందించారు.

ప్రథమ చికిత్స చేసిన పోలీసులు


క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేస్తున్న పోలీసులు

ఆలేరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు పోలీసులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన సోమవారం మండలంలోని బహదూర్‌పేటలో జరిగింది. మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన వంగాల మధుసూదన్‌రెడ్డి పనినిమిత్తం ద్విచక్రవాహనంపై వచ్చి తిరుగు ప్రయాణమయ్యాడు. బహదూర్‌పేట సమీపంలో అతడు వాహనం నుంచి పడిపోయాడు. తలకు బలమైన గాయాలు తగిలి అలాగే రోడ్డుపై ఉండిపోయాడు. అటుగా పెట్రోలింగ్‌కు వెళ్లి వస్తున్న ఆలేరు పోలీసులు మధుసూదన్‌రెడ్డికి మంచినీరు తాగించారు. వారి వద్ద ఉన్న ఫస్ట్‌ఎయిడ్‌తో ప్రథమ చికిత్స చేశారు. అనంతరం 108 వాహనంలో ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులను బహదూర్‌పేట గ్రామస్థులు ప్రశంసించారు. కానిస్టేబుల్స్ సైదులు, ప్రసాద్, నవీన్, అశోక్, నరేష్‌ను అభినందించారు.

తల్లి చనిపోయిందన్న మనోవేదనతో కుమారుడి మృతి

మోత్కూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ కేంద్రంలో అన్నెపువాడకు చెందిన బొల్లు సాయిలు సుమారు రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. అతనిది నిరుపేద కుటుంబం. భార్య సైదమ్మ కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తుండగా తల్లి అతడికి సేవలు చేసేది. నెల రోజుల కిందట తల్లి గుండెపోటుతో మృతి చెందింది. దీంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురై ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఆ కుటుంబానికి ఎలాంటి స్థిర, చరాస్థులు లేవు. ఉండటానికి ఇల్లు కూడ లేక పూరి గుడిసెలో ఉంటున్నారు. అతడికి ఇద్దరు కుమార్తెలు. వారూ చిన్నపిల్లలు. సాయిలు అంత్యక్రియలకు కూడా డబ్బులు లేకపోవడంతో మన మోత్కూరు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అంత్యక్రియల నిమిత్తం సోమవారం ఆ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసహాయం అందించారు. దశదిన కర్మ వరకు మరింత సహాయం అందిస్తామన్నారు. పెద్ద కుమార్తె శ్రావణి తండ్రికి తలకొరివి పెట్టింది. ఆర్థిక సహాయం అందించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, కోమటి మత్స్యగిరి, మొరిగాల శ్రీనివాస్, కోమటి జనార్ధన్ పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి



యాదగిరిగుట్ట రూరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లాలో తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు సోమవారం మృతి చెందాడు. సీఐ భాస్కర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూర్ గ్రామానికి చెందిన నల్లమాస చంద్రయ్య(45) గ్రామసమీపంలోని తాటిచెట్టు ఎక్కుతుండగా పైనుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. చంద్రయ్యకు భార్య పుష్పతో పాటు నలుగురు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు మృతి చెందగా కోడళ్ల బాధ్యతను చంద్రయ్య చూసుకుంటున్నారు. కుమారుడు భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భాస్కర్ తెలిపారు.

గంజాయి పట్టివేత

భువనగిరి టౌన్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం అదుపులోకి తీసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన సర్వేష్ అనే మియా సర్కార్ సోమవారం రైల్వేస్టేషన్ ముందు అనుమానాస్పదంగా కనిపించాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ బృందం సర్వేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించడంతో గంజాయి విక్రయ ప్రయత్నాలు వెలుగుచూశాయి. ఈ మేరకు నిందితుడి వద్ద రూ.7,500 విలువైన 15 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్టు టాస్క్‌ఫోర్స్ సీఐ రాధాకృష్ణ తెలిపారు. నిందితుడిని, స్వాధీనం చేసుకున్న గంజాయిని మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు.

26గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల



ఎనిమిది గేట్ల నుంచి విడుదలవుతున్న మూసీ ప్రాజెక్టు నీరు

నాగార్జునసాగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనుంచి వరద రాక పోటెత్తింది. ఈ సీజన్‌లో మూడు లక్షల పైచిలుకు వరద రావడం ఇదే మొదటిసారి. దీంతో సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా సోమవారం సాయంత్రానికి 585.90 అడుగులుగా (300.0315టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 6,006క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 4,949క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 300క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,745క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కులు, 26క్రస్ట్ గేట్ల నుంచి 2,51,582 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 2,93,982 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుండగా ఎగువనుంచి 3,05,553 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది.

ఎనిమిది గేట్ల నుంచి మూసీ నీటి విడుదల

కేతేపల్లి: హైదరాబాద్ నగరంలో కురిసిన వర్షానికి సోమవారం మరోసారి మూసీ రిజర్వాయర్‌కు వరద పెరిగింది. సోమవారం సాయంత్రానికి 15643.17 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు నీటిమట్టం 643.50డుగుల గరిష్ట స్థాయికి చేరడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 15,442.28క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు 142.29క్యూసెక్కులు విడుదల కొనసాగుతోంది.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

వలిగొండ: యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సంగెం, బొల్లేపల్లి కల్వర్టు పైనుంచి వరద నీరు పెరుగుతుండడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. ప్రొద్దటూరు వర్కట్‌పల్లి గ్రామాల నడుమ రాకపోకలను కూడా నిలిపివేశారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

చివరి రైతుల అవస్థలు

- నీరందక ప్రతి సీజన్‌లోనూ ఇదే తంతు
- తూములు మరమ్మతులకు నోచక నీరంతా వృథా
- చెరువుల్లోకి నీరురాక పడిపోతున్న భూగర్భజలాలు



గుర్రప్పగూడెంలో ఎండిన చెరువులోకి దిగి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు (ఫైల్)

ఆయకట్టు చివరి భూములకు నీరందక రైతులు అవస్థ పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా కాల్వ నిర్మాణ పనులు పూర్తిచేసినా చివరి భూములకు నీరందం లేదని దీంతో తమ భూములు బీడుగా మారుతున్నాయని రైతులు వాపోతున్నారు. డి-40కాల్వకు 37తూములు నిర్మించినా వాటి మరమ్మతులు నోచుకోకపోవడంతో నీరంతా వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, మాడ్గులపల్లి

పానగల్లులోని ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటైన డి-40 కాల్వను కట్టంగూరు మండలం బొల్లేపల్లి గ్రామంలో ప్రారంభమై నల్లగొండ మండలంలోని చిన్న సూరారంతోపాటు కొన్ని గ్రామాలను కలుపుకొని తిప్పర్తి మండలంలోని సర్వారం, పజ్జూర్, ఎరగండ్లగూడెం, వెంకటాద్రి పాలెం, సిలారిమీదిగూడెం, మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల, సీత్యాతండా, పుచ్చకాయలగూడెం, గుర్రప్ప గూడెం, గణపతివారిగూడెం, బొమ్మకల్ వరకు 23కిలోమీటర్ల మేరా కాల్వ విస్తరించడంతో పాటు 27వేల ఎకరాలకు ఆయకట్టుకు నీరందించేందుకు ఏర్పాటు చేశారు. రైతులు ఆశించిన మేర నీరు రాకపో వడంతో భూములు బీడుగా మారాయి. మాడ్గులపల్లి మండలంలోని గుర్రప్పగూడెం, ఇందుగుల, ఆగామోత్కూర్, సీత్యాతండా, బొమ్మకల్ గ్రామాల్లోని చెరువుల్లోకి సైతం నీరు రాకపోవడంతో భూగర్భజలాలు పడిపోతున్నాయి. మాడ్గులపల్లి మండలంలోని గ్రామాలు ఈ కాల్వపై ఆధారపడి



నీరు లేక వెలవెలబోతున్న డి-40కాల్వ

వ్యవసాయం చేస్తున్నారు. కాల్వ చివరి వరకు వస్తే సుమారు మూడు వేల ఎకరాలకు నీరందడంతో పాటు చెరువులు సమృద్ధిగా నిండి భూగర్భజలాలు పెరగడంతో బోరుబావుల మీద ఆధారపడిన రైతులు వ్యవసాయం చేసుకునే అవకాశముంది. నీరు చివరి వరకు రాకపోవడం మూలంగా ఎక్కువ మంది రైతులు వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు. డి-40 నీళ్లు చివరి వరకు వస్తే ఇందుగుల, గుర్రప్పగూడెం, సీత్యాతండా, పుచ్చకాయలగూడెం చెరువులు నిండే అవకాశముంది. తద్వారా భూగర్భ జలాలు పెరగడంతో రెండు పంటలు పండించుకునే అవకాశముంది. నీరు కిందకు రాకపోవడంతో బీడు భూములుగా ఉంచుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చివరి ఆయకట్టు నుంచి నీరందించడంతోపాటు చెరువులు నింపితే ఈ సమస్య ఉత్పన్నం కాదని రైతులు పేర్కొంటున్నారు.

మరమ్మతులకు నోచని డి-40 తూములు

డి-40 కాల్వకు 37తూములు నిర్మించినా వాటి మరమ్మతులు నోచుకోకపోవడంతో నీరంతా వృథా అవుతోంది. కాల్వ ప్రారంభం నుంచి తూములు సక్రమంగా ఉంటే చివరి దాకా నీరందే అవకాశముంది. తూములకు మరమ్మతులు లేకపోవడంతో నీరంతాపై రైతులు తూములను మూసివేసే పరిస్థితి లేదు. కాల్వకు ఎక్కువగా మోటార్లను ఉపయోగించి నీటిని వాడుకోవడం, అక్రమ తూములను ఏర్పాటు చేసి నీటిని కిందకు రాకుండాపై రైతులు ఆటంకపరుస్తున్నారని చివరి ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారబందీ విధానంతో నీరు కిందకు రాలేని పరిస్థితి నెలకొంది. నీటి విడుదల ప్రారంభించినా ఇప్పటివరకు నీరందడం లేదు.

చివరి ఆయకట్టుకు నీరందించాలి



డి-40 కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించాలి. నీరు లేకపోవడంతో చెరువులు నిండకపోవడంతో భూగర్భజలాలు ఎండిపోయాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి చివరి ఆయకట్టు వరకు నీరందించడంతోపాటు చెరువులను నింపాలి.

- మాడుగుల సాయిలు (పుచ్చకాయలగూడెం రైతు)

నీళ్ల కోసం తిప్పలు తప్పడం లేదు



డి-40 నీళ్ల కోసం తిప్పలు తప్పడం లేదు. నీటి విడుదలను ప్రారం భించినా చివరి భూముల వరకు రావడం లేదు. కాల్వల చుట్టు తిరిగినా పట్టించుకునే నాదుడే కరువయ్యారు. ఇప్పటికైనా నీటిని విడుదల సామర్థ్యాన్ని పెంచి చివరి భూములకు వరకు నీరందించేలా అధికారులు కృషిచేయాలి.

- వెంకట్‌రెడ్డి (మాజీ సర్పంచ్, రైతు, బొమ్మకల్)

రైతులకు ఇబ్బంది కలిగించం

డి-40కాల్వకు ఉదయ సముద్రం ప్రాజెక్టు నుంచి నీటి విడుదలను ప్రారంభించాం. 0-10 తూము వరకు నాలుగు రోజులు, 11 నుంచి 37వ తూము వరకు నీటి విడుదలను కొనసాగిస్తున్నాం. ప్రస్తుతం ఇందుగుల గ్రామం వరకు నీరు చేరుకుంది. మరో మూడు రోజులు నీటి విడుదల కొనసాగుతుంది. రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలిగించం. రైతులెవరూ ఆందోళన చెందవద్దు.

● ఆంజనేయస్వామి, డి-40 డీఈ

గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

● సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి



గర్నెకుంటలో వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

పెద్దవూర, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఐక్యంగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా పెద్దవూర మండల పరిధిలోని గర్నెకుంట, వెల్మగూడెం గ్రామాల్లో దాచిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు దాచిరెడ్డి డీవీఎస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి రూ.12లక్షలతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. మాధవరెడ్డి ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటి కొరత తీర్చడం అభినందనీయమన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా గ్రామాల్లో ప్రజలు ఐక్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉంటే ఇతర చెరువుల నుంచి నీటిని అందించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నాయకులు ధర్మారెడ్డి, నాగరాజు, వెంకటయ్య, లక్ష్మయ్య, శంకర్, ఎంపీడీవో సుధీర్, గ్రామ కార్యదర్శి ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర అభ్యాసం అవసరం



మాట్లాడుతున్న విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నిరంతర అభ్యాసం అవసరమని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నా రు. యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామ శివారులోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖాభివృద్ధి చెందుతారన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పూనం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ముందుకు వెళ్లలేక.. వెనక్కి రాలేక

● చిట్యాలలో ఆరు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు ● చౌటుప్పల్‌లో కొనసాగిన వాహనాల రద్దీ



చౌటుప్పల్: హైదరాబాద్ వైపు జాతీయ రహదారిపై బారులు తీరిన వాహనాలు

చిట్యాల రూరల్, చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో 65వ జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. గంటల కొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పోలీసులు తీవ్రంగా శ్రమించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయి. సోమవారం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరగడంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు సుమారు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్‌జామ్ అయింది. విద్యా సంస్థలకు సెలవులు ముగియడంతో వాహనాలు హైదరాబాద్‌కు బాట పట్టాయి. పెద్దకాపర్తి వరకు వెళ్లేసరికి బస్‌స్టేజీ సమీపంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండడంతో వాహనాలను సర్వీసు రోడ్డు నుంచి దారి మళ్లిస్తున్నారు. వాహనాలు నెమ్మదిగా వెళ్తున్న క్రమంలో చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వెళ్లడానికి సుమారు 30నిమిషాలకు పైగా సమయం పట్టిందని వాహనదారులు తెలిపారు. వాహనాలు నిలిచిపోకుండా నార్కట్‌పల్లి సీఐ నాగరాజు పోలీసులు, ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బందితో పెద్దకాపర్తి వద్ద ఫ్లైఓవర్ వంతెన పనులు జరిగే ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరింపజేశారు

రాత్రంతా వర్షం.. ట్రాఫిక్‌కు ఆటకం

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం 11:30 గంటల వరకు వాహనాల రద్దీ కొనసాగింది. ఏపీలోని వైజాగ్, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు భారీగా వాహనాలు రావడంతో అంతా అయోమయ పరిస్థితి నెలకొంది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఫ్లైఓవర్ నిర్మిస్తుండడంతో కొన్ని వాహనాలను సర్వీసు రోడ్ల వెంట పంపిస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డులో ఆదివారం రాత్రి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. చౌటుప్పల్ మీదుగా ఔటర్‌రింగ్ రోడ్డు వరకు ట్రాఫిక్ కొనసాగిందని వాహనదారులు తెలిపారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పోలీసులు తెల్లవారుజాము నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐలు మన్మథ కుమార్, విజయ్‌మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.



పెద్దకాపర్తిలో సర్వీసు రోడ్డు నుంచి వెళ్తున్న వాహనాలు

శివకేశవులకు విశేష పూజలు



లక్ష్మీనారసింహులకు కల్యాణం నిర్వహిస్తు హారతి నివేదిస్తున్న అర్చకుడు


యాదగిరిగుట్ట, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వామిఅమ్మవారికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్ర రీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు మూల మూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సా యంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్ర నామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటికమూర్తులను అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. వివిధ విభాగాల ద్వారా ఖజానాకు రూ.23,94,907 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

కొనసాగిన భక్తుల రద్దీ

మూడు రోజుల(శుక్ర, శని, ఆదివారం) సెలవులు కావడంతో సోమవారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం, సాయంత్రం బ్రేక్ దర్శనం రెండు గంటలు, మధ్యాహ్నం ఆరగింపు గంట సమయం కలుపుకొని మూడు గంటల పాటు ఉభయ క్యూలైన్లల్లో భక్తులు వేచి ఉన్నారు. రాత్రి వరకు రద్దీ కొనసాగింది. ప్రత్యేక దర్శనానికి అర్ధగంట, ధర్మదర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. సుమారు 23వేల మంది దర్శించుకున్నారు. కొండపైన బస్టాండ్‌లో హైదరాబాద్‌కు చెందిన భక్తుల మధ్య బస్సు ఎక్కేటప్పుడు స్వల్ప వాగ్వాదం జరిగింది.

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనృసింహుడి ఆలయంలో సోమవారం విశేష అర్చనలు జరిగాయి. ఆలయంలో ప్రాత:కాలార్చనలు పూర్తయాక అర్చకులు మూలవర్యులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి సహస్ర నాగవల్లీ దళార్చన జరిగింది. ఉదయం 9:30గంటలకు లక్ష్మీనృసింహుడి పరిణయోత్సవ క్రతువు ప్రారంభమైంది. శ్రీదేవి, భూదేవి సమేత మట్టపల్లి లక్ష్మీనరసింహుడి మూర్తులను కల్యాణ వేదికపై అధిష్ఠింపజేసి విష్వక్సేనారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సరికొండ నవీన్ ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

ఖిల్లా ముఖద్వారాన్ని పట్టించుకోరా?



వర్షాలకు కూలుతున్న ఖిల్లా ముఖద్వారం

దేవరకొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ ఖిల్లా ముఖ ద్వారాలు, ప్రధాన గోపురాలు వర్షాలకు కూలుతున్నాయి. పురావస్తు టూరిజం శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పురాతన కట్టడాలు, శిల్పాలు దెబ్బతింటున్నాయి. 13వ శతాబ్ధంలో నిర్మితమైన దేవరకొండ కోటకు 750 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రఉంది. తొలి ఏకాదశి, మహాశివరాత్రి పర్వదిన వేడుకలను దేవరకొండ ఖిల్లాలోని శివాలయంలో జరుపుకుంటారు. పర్యాటకులతోపాటు దేవరకొండ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు కోటకు చేరుకొని దేవాలయంలో పూజలు చేస్తారు. దేవరకొండ ఖిల్లాలోని పూర్ణకుంభం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం. సుదీర్ఘ చరిత్రకలిగిన దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎరువుల కొరత తీర్చాలి

నల్లగొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలో ఎరువుల కొరత తీర్చాలని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలాలకు, పీఏసీఎస్‌లకు యూరియా సరఫరా కాకపోవడంతో పత్తి, వరి పంటలకు ఎరువులు లేక పంటలు ఎదగడం లేదని, పంటలు దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపించనుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా పడటంతో పాటు సాగర్ ఆయకట్టుకు నీటివిడుదల వల్ల యూరియా అవసరాల పెరిగాయన్నారు. ఇప్పటికైనా జిల్లాకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని కోరారు.

హైలెవల్ హామీ అమలుకాలే!

● 2020లో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన అప్రోచ్ రోడ్డు ● మరమ్మతులు చేసి రాకపోకల పునరుద్ధరణ ● హైలెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని గత ప్రభుత్వం హామీ ● కాంగ్రెస్ సర్కార్‌లోనైనా మంజూరయ్యేనా?



అమ్మనబోలు వద్ద మూసీ వాగుపై ఉన్న బ్రిడ్జి

నార్కట్‌పల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు-పొడిచేడు గ్రామాల మధ్య ఉన్న మూసీ వాగుపై హెలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఐదేళ్లుగా మాటలకే పరిమితమైంది. ఈ వాగుపై ఉన్న లోలెవల్ బ్రిడ్జిని హైలెవెల్ బ్రిడ్జిగా మారుస్తామని బీఆర్ఎస్ హయాంలో అప్పటి మంత్రి జగదీశ్‌రెడ్డి హామీ ఇచ్చారు. పాలకులు మారినా బ్రిడ్జి ప్రతిపాదనలు ముందుకు కదలడం లేదు. ఇదే మండల వాసి అయిన ప్రసుత రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. నల్లగొండ-యాదాద్రి భువనగిరి జిల్లాలకు సరిహద్దుగా అమ్మనబోలు-పొడిచేడు శివారుల్లో ప్రవహించే మూసీ వాగుపై లోలెవల్ బ్రిడ్జి ఉన్నది. 2020 అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు ఎగువన హైద్రాబాద్ నగరం నుంచి వచ్చిన వరద నీటి ఉధృతితో లోలెవల్ బ్రిడ్జికి అనుసంధానంగా ఉండే ఆర్అండ్‌బీ రోడ్డు కొట్టుకుపోయింది. రక్షణ గోడలు కూడా కొన్ని చోట్ల దెబ్బతిన్నాయి. దీంతో మోత్కూర్- నార్కట్‌పల్లి మధ్య అప్పట్లో కొన్ని రోజులు రాకపోకలు నిలిచిపోయాయి. అప్రోచ్ రోడ్డు సుమారు 184మీటర్ల మేర కొట్టుకుపోగా సుమారు రూ.75లక్షల అంచనా వ్యయంతో అప్పట్లో ఈ రోడ్డును పునరుద్ధరించారు. వరద ఉధృ తికి దెబ్బతిన్న బ్రిడ్జిని అప్పటి మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. వరద ఉధృతితో ఎప్పు టికైనా ఈ బ్రిడ్జికి ముప్పేనని గ్రహించి హైలెవల్ బ్రిడ్జి నిర్మి స్తామని హామీ ఇచ్చారు. అప్పటి సీఎం కేసీఆర్‌ను కలిసి ప్రత్యేక నిధుల కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఈ బ్రిడ్జి ఎత్తు పెంచే ప్రతిపాదనలు సిద్ధం కాలేదు.

మంత్రి కోమటిరెడ్డి దృష్టి పెడితే

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇదే మండల వాసి కావడం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవ చూపి ప్రత్యేక దృష్టి పెడితే మోక్షం లభించవచ్చని రెండు జిల్లాల ప్రజలు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం హ్యామ్ విధానాన్ని అనుసరిస్తున్న నేపథ్యంలో అవకాశముంటే ఈ బ్రిడ్జిని కూడా హ్యామ్‌లో చేర్చి మోక్షం కలిగించాలని కోరుతున్నారు.

హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలి



అమ్మనబోలు-పొడిచేడు మధ్యలో ఉన్న మూసీ వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి. హైద్రాబాద్‌లో కురిసిన భారీ వర్షాలకు అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయినపుడు హైలెవెల్ బ్రిడ్జిగా మారుస్తామని గత ప్రభుత్వంలో హామీ ఇచ్చారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా మూసీ వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. ఈ రోడ్డుపై రాకపోకలు పెరిగే అవకాశం దృష్ట్యా ఆ దిశగా స్థానిక నేతలు అధికార పార్టీ ప్రజాప్రతినిధులను కలిసి విజ్ఞప్తి చేయాలి.

● బద్దం రాంరెడ్డి, అమ్మనబోలు

నేటి నుంచి ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి శిక్షణ

నల్లగొండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సంయుక్తగా జిల్లాలోని 229 ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బాల, బాలికల భద్రత, అక్రమ రవాణా వంటి అంశాలపై ఈ నెల 19 నుంచి సెప్టెంబరు 9వ తేదీ వరకు నాలుగు విడతలుగా జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు డీఈవో భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. స్పెల్‌కు కేటాయించిన ఉపాధ్యాయులు అదే స్పెల్‌లోనే శిక్షణ పొందాలని ఆయన సూచించారు.

30 తేదీలోగా ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడలు పూర్తి

నల్లగొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): డీఈవో ఆదేశానుసారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు 30వ తేదీలోగా పూర్తిచేయనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి డి. విమల తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గాలకు కన్వీనర్లను నియమించి సెప్టెంబరులో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. డీసీబీసీ సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20తేదీ వరకు జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కన్వీనర్లును నియమించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మా మొర ఆలకించండి

'ప్రజావాణి'లో కలెక్టర్‌కు బాధితుల వినతి



నల్లగొండ(కలెక్టరేట్), ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం కింది నుంచి పైస్థాయి అధికారుల వరకు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. అయినా ఏ ఒక్కరు కూడా తమ సమస్యల పట్టించుకున్న పాపానపోలేదు. చివరకు ప్రజాప్రతినిధులను కలిసినా ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోయారు. జిల్లా నలుమూలల నుంచి అనేక మంది బాధితులు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి వారం వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి కార్యక్రమానికి హాజరై కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం సమర్పించారు. వారిలో కొందరు వ్యక్తిగత అంశాలపై రాగా మరి కొందరు సామాజిక అంశాలపై తరలివచ్చారు. జిల్లా కలెక్టర్ వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిలో కొన్నింటిని అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు లేఖలు రాశారు. కాగా వారంవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి కొందరు జిల్లా అధికారులు తరచూ డుమ్మా కొట్టడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగమంతా హాజరై ప్రజలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సింది పోయి ఈ కార్యక్రమానికి తరచూ గైర్హాజరవుతూ తమ కింది స్థాయి అధికారులను సమావేశాలకు పంపించడమేమిటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ విషయంపై కొందరు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొన్ని వారాలుగా తరచూ ప్రజావాణికి గైర్హాజర్ అయిన ఓ అధికారిపై మండిపడినట్లు సమాచారం.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



మా గ్రామ పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా అనేక అవకతవకలకు పాల్పండింది. గత ప్రభుత్వం 2020 నుంచి 2023 వరకు సుమారు 29 నెలల పాటు ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవస్థను రద్దు చేసి ఆ బాధ్యతలను పంచాయ తీ కార్యదర్శులకు అప్పగించింది. ఆ సమయంలో తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపాధిహా మీ పథకంలో చేపట్టిన హరితహారం మొక్కల పెంపకం, నిర్వహణలో ఉపాధి హామీ పనులకు హాజరుకాని వారి పేర్లను సైతం నమోదు చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఒక్క రోజు దిగిన ఫొటోను రెగ్యులర్‌గా యాప్‌లో అప్‌లోడ్ చేసి అక్రమాలకు పాల్పడటమే కాకుండా తమ విధులకు సైతం గైర్హాజరవుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దురుసుగా వ్యవహరిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై సంబంధిత పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి.

- బండారు గణేష్, పాములగుండ్ల, కట్టంగూరు

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



మేము నిరుపేద కుటుంబానికి చెందిన వారము. నాకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. దీంతో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నా. అనంతరం అధికారులు విచారణకు వచ్చి తమ స్థలంలో ఫొటోను తీశారు. నాకు తప్పకుండా ఇల్లు మంజూరవుతుందని భావించాను. కానీ కాని చివరలో అధికారులు విడుదల చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో నా పేరు లేదు. దయచేసి అన్ని అర్హతలు ఉన్న తన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి.

- చిట్టిపాక శోభ, ఓగోడు, నకిరేకల్

విచారణ చేసిన న్యాయం చేయాలి



నేను గతంలో జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల నీలగిరి కాలనీలోని ప్లాట్ నెంబర్ 59లో 125 గజాల ప్లాటు కొనుగోలు చేశాను. నా ప్లాట్‌లో పది గజాల భూమిని పక్క ప్లాట్‌కు చెందిన ఆక్రమించుకున్నాడు. దీనిపై పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. వారి సూచనల మేరకు మునిసిపల్ అధికారులను సంప్రందించాను. దీంతో మునిసిపల్ అధికారులు విచారణ చేసి ఆక్రమణకు పాల్పడిన వారికి నోటీసులు సైతం జారీ చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేదు. దయచేసి విచారణ జరిపించి నా స్థలాన్ని నాకు అప్పగించాలి.

- కొంపల్లి విజయ, నల్లగొండ

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నార్కట్‌పల్లి, మునుగోడు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ(టీఎస్) జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో సో మవారం నిర్వహించిన సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 1వ తేదీన నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎస్.రామచంద్రారెడ్డి, నాయకులు జి.అయ్యపురెడ్డి, వి.ఇద్దయ్య, ఆర్.హెప్సిబా, ఆర్.వెంకన్న, అంజయ్య, రాంరెడ్డి, రాధాకుమారి, శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, పద్మ, కుమారస్వామి, శ్రీనివాస్, మల్లిఖార్జున్, విజయలక్ష్మి, సతీశ్, అనసూయ, భవాని, కృష్ణవేణి, జ్యోతి పాల్గొన్నారు.

● మునుగోడులో పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసూఫ్ పాషా, అన్నపురెడ్డి మాట్లాడుతూ ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు.

● నల్లగొండ పట్టణంలోని ఎమార్సీ భవన్ ఆవరణలో టీఆర్‌టీయూ అర్బన్, రూరల్‌శాఖ బాధ్యులు వీరమల్లు శ్రీనివాస్‌గౌడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కడారి కృష్ణ, భాస్కర్, నాగయ్య, వెంకట్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ పనులు పూర్తి చేయాలి



అసంపూర్తి భవనం ఎదుట బీజేపీ నాయకుల నిరసన

చండూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): చండూరు మునిసిపాలిటీలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం ఎదుట సోమవారం తమ పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధుల లేమితో గుత్తేదారు డు పనులు మధ్యలోనే నిలిపివేశారని అధికారులు చెబుతున్నారని అన్నారు. దీంతో రోడ్డు విస్తరణలో చిరువ్యాపారులు అడ్డాలు కోల్పోయి వీధిన పడ్డారని, ప్రభుత్వం నిధులు వెంటనే కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, నాయకులు భూతరాజు శ్రీహరి, సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, వెంకన్న, గణేష్, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, శంకర్, స్వామి, ఓంకారం పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకన్న



వెంకన్న

నకిరేకల్, ఆగస్టు 18, (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన మండల వెంకన్నను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందు కు కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స.హ.చట్టం సమర్థంగా అమలు చేయాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం సమర్థంగా అమలయ్యేలా ఆదేశాలివ్వాలని సమాచార హక్కు వికాస సమితి ప్రతినిధులు యరమాద కృష్ణారెడ్డి, పసునూరి శ్రీనివాసు, శ్రీనివాస్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని ఆర్టీఐ కమిషనర్ కార్యాలయంలో ఆర్‌టీఐ కమిషనర్ దేశాల భూపాల్‌ను సోమవారం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాల్లో పర్యటించి ఆర్‌టీఐ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సహ చట్టంపై ఇంకా అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

కట్టంగూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. కట్టంగూరు మండలం ఈదులూర్‌లో సోమవారం నిర్వహించిన జీపీ వర్కర్స్ (సీఐటీయూ) మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికులకు సెలవులు ఇవ్వకుండా పనిభారంతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని దుస్తులు, సబ్బులు, నూనెలు, చెప్పులు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని ఉన్నా ఆ ఆదేశాలను ఎవరూ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెంజెర్ల సైదులు, మురారి మోహన్, టీ.వెంకటమ్మ, పొన్న అంజయ్య, గుడుగుంట్ల వెంకటయ్య, రామలింగయ్య పాల్గొన్నారు.

మైనార్టీ పాఠశాలను వేరే భవనానికి తరలించాలి

నకిరేకల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్‌లోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో సరైన వసతులు లేనందున ఆ పాఠశాలను తక్షణమే అన్ని సౌకర్యాలు ఉన్న భవనానికి మార్చాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నకిరేకల్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత భవనంలో విద్యార్థినులకు సరిపడా మౌలిక వసతులు లేవని వెంటనే ఇతర భవనంలోకి మార్చాలని ఆర్సీవో, నల్లగొండ ఆర్డీవోను ఆదేశించారు. అనంతరం మండలంలోని చందుపట్ల గ్రామంలో ఒక కాలనీకి తాగునీటి సమస్య పరిష్కరించాలని గతంలో రూ.80వేలు మంజూరు చేసినా ఇంకా పనులు ఎందుకు పూర్తి చేయలేదని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి ఉన్నారు.

స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి : సీపీఐ

కనగల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు నాయకులు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి కోరారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్టీ మండల కమి టీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రోడ్లకు అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. చిలకరాజు రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గంట సత్తనారాయణ, దేంటి పాండరి, అంజనేయులు, జోగు సురేందర్, క్రిష్ణయ్య ఉన్నారు.

పాలస్తీనాపై దాడులు నిలిపివేయాలి



క్లాక్‌టవర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

నల్లగొండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలని నల్లగొండ పట్టణంలో అన్నివర్గాల ప్రజలు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మొదలైన ఈర్యాలీ క్లాక్ టవర్ సెంటర్ వరకు సాగింది. పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కవులు, సాహితీ వేత్తలు, కళాకారులు, యువకులు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్య పాల్గొని పాలస్తీనాకు మద్దతుగా నిలిచారు. క్లాక్ టవర్ సెంటర్‌లో రక్తపుమడుగుల్లో ఉన్న దిష్టిబొమ్మను ప్రదర్శించారు.

'మూసీ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మార్చాలి'

కేతేపల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మూసీని ప్రభుత్వం పర్యాటక ప్రాంతంగా మార్చాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యాన మూసీ ప్రాజెక్టు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మూసీ డ్యాం దిగువన మూసీ నదిలోకి దిగి కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, పార్టీ నాయకులు ఎస్.సత్తయ్య, సీహెచ్.రమేష్, జి.భాగ్యమ్మ, వి.వెంకన్న, నీలం సైదులు పాల్గొన్నారు.

మీ సేవ ఫెడరేషన్ నూతన కార్యవర్గం

నకిరేకల్, ఆగస్టు 18, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా నకిరేకల్‌కు చెందిన వాసుదేవుల క్రాంతికుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం కీర్తన, గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్, ఉపాధ్యక్షులు రమావత్ రాజా, దొమ్మాటి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు కుసుమ జగదీష్, అక్కనపల్లి హోంప్రకాష్, కోశాధికారిగా కొత్త సంతోష్‌రెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు.

ఘనంగా కాటమయ్య బోనాల ఉత్సవాలు



చిట్యాల మండలం నేరడలో బోనాలతో వెళ్తున్న మహిళలు

చిట్యాలరూరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరడలో సోమవారం కాటమయ్య బోనాల ఉత్సవాలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. గౌడకులస్తులు బోనాల ఉత్సవాలతో కుటుంబ సభ్యులు ఆడబిడ్డలు బంధుమిత్రులతో ప్రధాన కూడళ్లు కళకళలాడాయి. మహిళలు, యువతులు, చిన్నారులు బోనాలను ఎత్తుకుని కంఠ మహేశ్వరస్వామి ఆల యం వద్దకు ప్రదర్శనగా వెళ్లారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకున్నారు. బోనాల ప్రదర్శనలో మహిళలతో పాటు కుటుంబ సభ్యులంతా కలిసి మేళతాళాలతో ఆనందదోత్సాహాలతో నృత్యాలు చేస్తే సందడి చేశారు.

● గట్టుప్పల్ : తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి అనుకూలంగా జరుపుకునేది బోనాల పండుగని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇన్‌చార్జి క్యామ మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బోనాల పండుగ సందర్భంగా బోనాల ఊరేగింపులో పాల్గొని ముత్యాలమ్మతో పాటు పలు దేవతల బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు తెలంగాణలో పెద్దపీట వేస్తారని ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంస్కృతి ఇక్కడ ఉండటం ప్రజల అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ బోనాల ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, కుండే వెంకటేశం, రావుల ఐలయ్య, మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, కుండే సత్తయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గొల్ల కుర్మల కులదైవం కామరతి బీరప్పకు చెర్వుగట్టులో బోనాల వేడుకను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల కుర్మ మహిళలు బోనాలను అలంకరించుకుని శిరస్సుపై ధరించి ఆచార, సంప్రదాయ డప్పు నృత్యాల మధ్య కామరతి బీరప్ప దేవాలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. అనంతరం కామరతి బీరప్పకు భక్తితో నైవేద్యం సమర్పించారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచులు మల్ల బాలకృష్ణరమణ, నేతకాని కృష్ణయ్య, పున్నంరాజు యాదగిరి, రేగట్టె నర్సింహారెడ్డి, నవీన్‌రెడ్డి, మల్ల శంకర్, గడుసు శశిధర్‌రెడ్డి, బాలెం బిక్షం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సులభ బోధన కోసమే టీఎల్‌ఎం మేళా

నల్లగొండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులకు బోధన అర్థం కావడానికి టీఎల్‌ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీడీవో యాకుబ్ నాయక్, ఎంఈవో కత్తుల అరుంధతి తెలిపారు. నల్లగొండ మండల సాయి టీఎల్‌ఎం మేళాకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మండలం, అర్బన్ ప్రాంతాన్ని పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు 200 టీఎల్‌ఎంలను తీసుకువచ్చి ప్రదర్శించారు. విషయాల వారిగా 10 టీఎల్‌ఎంలను జిల్లా స్థాయిటీఎల్‌ఎం మేళాకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ బాధ్యులు వీరమల్లు శ్రీనివాస్‌గౌడ్, కడారి కృష్ణ, బత్తుల భాస్కర్, బొడ్డు నాగయ్య పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం నిర్వహించిన టీఎల్‌ఎం ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. మొత్తం 6 అంశాలకు సంబంధించి ఉపాధ్యాయులు తమ సృజనకు పదును పెడుతూ తయారు చేసిన ఆలోచింపజేశాయి. మొత్తం 27 ప్రాథమిక పాఠశాలల నుంచి 103 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ మేళాలో 43మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ మేళాలో ప్రతిభ చూపిన 10 ప్రాజెక్టులను జిల్లా స్థాయి టీఎల్‌ఎం మేళాకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో వెంకటేశం, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు డీ.రాములు, బీ.హిమజ, సీసీవో బాజ మురళి, ఆర్‌పీ సామ రామచంద్రారెడ్డి, కొన్నె శంకరయ్య, బొజ్జ అంజయ్య, హెప్సిబా, ఆర్.వెంకన్న, పాల్గొన్నారు.

● చిట్యాల : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళాను ఎంఈవో పోనుగోతు సైదానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్‌ఎంలను ప్రదర్శించారు. 10 ఉత్తమ టీఎల్‌ఎంలను ఎంపిక చేసి జిల్లాస్థాయికి పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, ఉపాధ్యాయులుపాల్గొన్నారు

● కనగల్ : కనగల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు రూపొందించిన పలురకాల బోధనోపకరణాలను(టీఎల్‌ఎం)ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ వల్లపట్ల పద్మ, , కేజీబీవీ ఎస్ఓ స్వప్న, థామసయ్య పాల్గొన్నారు.

● మునుగోడు : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ప్రతిభ బోధన అభ్యాసన సామాగ్రి టీచర్లకు ప్రశాంస పత్రంతో పాటు మెమోంటోలను విద్యాధికారి (ఎంఈవో) టీ. మల్లేశం అందజేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

'అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోరు'

మునుగోడు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మునుగోడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిస్వార్థంగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో పాటు అతడి అనుచరులు అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు ఏమాత్రం ఊరుకోరు అని ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి కోమటిరెడ్డి రాగోపాల్‌రెడ్డిపై కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, అతడి అనుచరులు చేసిన అసత్య ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. అభివృద్ధిని మరిచిన ప్రభాకర్‌రెడ్డి తన హయాంలో సరంచులు, ఎంపీటీసీలపై అక్రమ కేసులు పెట్టించడం, అధికారులను వేధింపులకు గురి చేసిన చరిత్ర అని విమర్శించారు. సమావేశంలో బ్లాక్, మండల, పట్టణ పార్టీల అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, భీమనపల్లి సైదులు, ఆరేళ్ల సైదుల పందుల భాస్కర్, గురిజ నర్సింహా, పోలగోని ప్రకాష్, జనిగల ముత్యాలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జీవితం ఆదర్శనీయం

● జిల్లాలో ఘనంగా పాపన్నగౌడ్ జయంతి



నకిరేకల్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, కనగల్, నకిరేకల్, నార్కట్‌పల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు. పాపన్న జయంతి సందర్భంగా పలు మండలాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కట్టంగూరులో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎరకల సత్తయ్య, రవి, కానుగు శ్రీను, ఐతగోని సైదులు, శివ, నవీన్, పోగుల యాదగిరి, తిరుమలేశ్, సోములు, అంజయ్య, మల్లేశ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కనగల్ మండలంలోని దోరెపల్లి గ్రామంలో మహనీయుల ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో నాయకులు సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కనగల్ ఎక్స్‌రోడ్డు వద్ద గౌడ సంఘం నాయకులు సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కమిటీ అధ్యక్షుడు యాదగిరి సైదులుగౌడ్, నరేందర్ గౌడ్, రవీందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, రాంచంద్రం గౌడ్, మురళి, బాలరాజు, విక్రమ్ తదితరులు న్నారు. నార్కట్‌పల్లి మం డల కేంద్రంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ, జెరిపోతుల భరత్, పుల్లెంల శ్రీనివాస్, వేముల సత్తయ్య, బోయపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. నకిరేకల్‌లో వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేరు వేరుగా పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మెయిన్ సెంటర్‌లో పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్నగౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో...



నల్లగొండలో పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

యూరియా వినియోగం పెరిగింది

(5వ పేజీ తరువాయి)


తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి నానో యూరియాను ఎలా పిచికారీ చేయాలో ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. దీంతో రైతులు క్రమంగా నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు. నానో యూరియా వాడకంతో వరి, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

రైతులకు సరిపడా యూరియా అందుబాటులో : శ్రవణ్‌కుమార్, జేడీఏ

జిల్లాలో ప్రస్తుతం 2,600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇప్పటికే 44వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు కొనుగోలు చేశారు. రెండు రోజుల్లో వెయ్యి టన్నుల యూరియా జిల్లాకు రానుంది. నెలఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వస్తుంది. రైతులు వారి అవసరాలకు అనుగుణంగా ముందుగానే యూరియాను కొనుగోలు చేసుకోవడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. సెప్టెంబరు మాసం నుంచి మరో 21 వేల యూరియా అందుబాటులోకి వస్తుంది.

యూరియా కొరత లేదు : ఇలా త్రిపాఠి, కలెక్టర్

జిల్లాలో యూరియా కొరత లేదు. ఇప్పటికే సుమారు 70శాతం మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారు. జిల్లాలో ప్రణాళిక ప్రకారం యూరియాను రైతులకు అందిస్తున్నాం. నానో యూరియా వాడకంతో వరి, కూరగాయల పంటలో మంచి దిగుబడి వస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తాయి. ఇప్పటి వరకు జిల్లాలో రైతులు 24వేల లీటర్ల నానో యూరియాను కొనుగోలుచేసి వినియోగించారు. ఇంకా 40వేల లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉంది.



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	585.90 (300.0315)	3,05,553	2,93,982
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.50 (4.04)	15,643	15,643
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.519 (37.6826)	2,55,688	3,10,060

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220



యూరియా వినియోగం పెరిగింది

జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో పంటల సాగులో యూరియా అవసరం పెరిగింది. ఒకేసారి పత్తితో పాటు వరి పంటకు వినియోగం పెరగడంతో అవసరాలకు అనుగుణంగా జిల్లాకు యూరియాను తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా సరిపడా సరఫరా కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం కోరిన విధంగా రాష్ట్రంతోపాటు జిల్లాకు కూడా సరఫరా కావాల్సిన ఉండగా, అందుకు భిన్నంగా కేంద్రం నుంచి యూరియా సరఫరా కావడం లేదు.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

» ఒకేసారి పత్తి, వరికి పెద్ద మొత్తంలో వినియోగం » జిల్లాలో ప్రస్తుతం 2,600మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు » నానో యూరియాపై రైతులకు అవగాహన

రాష్ట్రంలో అత్యధికంగా జిల్లా కోసం యూరియా ఇండెంట్ పెట్టి అధికంగా తెప్పించినట్లు జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో యూరియా అవసరం పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల కావడంతో పాటు అంతకుముందే ఆయకట్టు కింద బోరు బావుల కింద పెద్ద మొత్తంలో రైతులు నార్లు పోశారు. అనుకున్న మేరకు నాగార్జునసాగర్ నుంచి ఎడమ కాల్వకు నీటి విడుదల చేయడంతో ఒక్కసారిగా యూరియా వినియోగం పెరిగింది. దీంతోపాటు నాన్ ఆయకట్టు కింద కూడా వర్షాలతో వరి నాట్లు జోరందుకున్నాయి. ఏకకాలంలో పత్తి, వరికి వినియోగం పెరగడంతో రైతులు యూరియాకోసం ఎగబడుతున్నారు.

భారీగా పెరిగిన పంటల విస్తీర్ణం...

జిల్లా వ్యాప్తంగా పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. జూన్ జూలై మాసంలో పెద్దగా వర్షాలు లేకపోవడంతో పంటల విస్తీర్ణంపై సందిగ్ధం ఏర్పడింది. అయితే ఆగస్టులో వరుస వర్షాలతో పంటల విస్తీర్ణం పెరిగింది. జిల్లాలో 5.57లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. గత ఏడాదికంటే ఈసారి 11వేల ఎకరాల్లో పత్తి విస్తీర్ణం పెరిగింది. జిల్లా వ్యాప్తంగా 3.37లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయి. మరో 1.20లక్షల ఎకరాల్లో నెలాఖరులోగా నాట్లు పూర్తికానున్నాయి. ప్రస్తుత సీజన్‌లో యూరియా 70వేల మెట్రిక్ టన్నులు అవసరమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. వాస్తవానికి సెప్టెంబరు మాసం వరకు వానకాలం పంటకు సంబంధించి ఏటా ఇండెంట్ పెడతారు. కాగా, ఈ సారి ఇతర జిల్లాల కంటే నల్లగొండకు అత్యధికంగా యూరియా సరఫరా అయినట్లు సమాచారం. జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా ఇండెంట్ పెట్టడంతో ఆగస్టు రెండోవారం నాటికే జిల్లాకు 44వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. మరో 26వేల మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబరు వరకు సరఫరాకానుంది. రెండు రోజుల్లో 1,000 మెట్రిక్ టన్నుల యూరియా రానుండగా, నెలాఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి కానుంది. అందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 21వేల మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబరు మాసం అవసరాలకు అనుగుణంగా తెప్పించనున్నారు.

నానో యూరియాపై రైతులకు అవగాహన

జిల్లాలో సాధారణ యూరియాతో పాటు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ద్రవ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభం. అంతేగాక రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారీ చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40శాతం

- మిగతా 8వ పేజీలో...



26గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల

● ఎనిమిది గేట్ల నుంచి మూసీ నీటి విడుదల

నాగార్జునసాగర్, కేతేపల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువనుంచి వరద రాక పోటెత్తింది. ఈ సీజన్‌లో మూడు లక్షల పైచిలుకు వరద రావడం ఇదే మొదటిసారి. దీంతో సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, సోమవారం సాయంత్రానికి 585.90 అడుగులుగా (300.0315టీఎంసీలు) నమోదైంది. హైదరాబాద్ నగరంలో కురిసిన వర్షానికి సోమవారం మూసీ రిజర్వాయర్‌కు మరోసారి వరద పెరిగింది. సోమవారం సాయంత్రానికి 15643.17 క్యూసెక్కులుగా ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 15,442.28క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 7

క్రీడలతో సమదృష్టి సాధ్యం

● గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారు

● బీసీసీఐ మాజీ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ 6



బాధితులకు సత్వర న్యాయం జరగాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 38మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నేరుగా వారితో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం ఫోన్‌ల్లో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఫిర్యాదుదారులు నేరుగా పోలీస్‌స్టేషన్ ఎస్పీ కార్యాలయానికి రావాలని సూచించారు.

యుద్ధవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న



పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మొట్టమొదటి తెలంగాణ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తండు సైదులుగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సీపీఎం జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్యగౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని సోమవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని 11వ వార్డు కతాల్‌గూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, బహుజన రాజ్యాధికారం కోసం కలిసి పనిచేయాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా, మండలకేంద్రాల్లోనూ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చెట్ల వెంకటేశం, మాజీ సర్పంచులు గుజ్జుల జనార్దన్‌రెడ్డి, అయితగోని యాదయ్య, అయితగోని జనార్దన్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు దండేపల్లి సత్తయ్య, కంకణాల నాగిరెడ్డి, పజ్జూరి ప్రదీప్‌గౌడ్, కోశాధికారి దండెంపల్లి అనిల్‌గౌడ్, ఐతేగోని స్వామిగౌడ్, కారింగ్ నరేష్‌గౌడ్, పజ్జూరి అంజయ్య, పజ్జూరి సాయిలు, పాలకూరి యాదగిరి పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండటౌన్,ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి):ఆదివాసి హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్, కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24న వరంగల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సాంఘిక వేదిక ఉమ్మడి జిల్లా సమన్వయకర్త సీహెచ్ సుధాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ప్రజాసంఘాల వేదిక నాయకుడు బొట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో బహిరంగసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశంలో ఆదివాసులు జీవించే హక్కును పూర్తిగా హరిస్తున్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రమాదకరమైన ఫాసిస్టు పాలనకు తెరలేపిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఇందూరు సాగర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరసింహ, దాడి భాస్కర్‌రెడ్డి, అరుణ జ్యోతి, బేబీ రాణి, రామయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మర్రిగూడ, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిక్షణకు కృషిచేయాలని ప్రొఫెసర్ కుంభం పురుషోత్తంరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. 'పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం' అనే అంశాలపై శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ మెరుగుపడాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా పాఠశాలలు కృషి చేయాలన్నారు. పాఠశాల గ్రంథాలయానికి రూ.15వేలు విరాళం అందజేశారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

దేవరకొండలో వైభవంగా స్వర్ణరథ ప్రారంభోత్సవ పూజలు ప్రారంభం



అయ్యప్పస్వామి దేవాలయం నుంచి ఊరేగింపు వెళుతున్న స్వర్ణరథం



పూజల్లో పాల్గొన్న బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండ వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో స్వర్ణరథ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆది, సోమవారాలలో దేవాలయ ప్రాంగణంలో స్వర్ణరథ కమిటీ ఆధ్వర్యంలో 50 హోమ గుండాలలో 250 మంది దంపతులతో పాల్గొన్నారు. సాయంత్రం మొదటగా వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకొని అయ్యప్పస్వామిని దర్శించుకొని పూజలు చేసి వేదమంత్రాలతో స్వర్ణ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండలో వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ నిర్వాహకులు భక్తి, భావంతో దేవాలయాన్ని నిర్మించుకొని శిల్పకళ నైపుణ్యంతో బంగారు పూతతో స్వర్ణ రథాన్ని ప్రారంచడం అభినందనీయమన్నారు.

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

భక్తి కీర్తనలు, భారీ ఊరేగింపు మధ్య దేవరకొండలో కొనసాగిన స్వర్ణరథ ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన స్వర్ణరథం ఊరేగింపు వేలాది మంది భక్తులు, మంగళవాయిద్యాలు, సంకీర్తనలు మధ్య భక్తి, భావంతో మీనాక్షిసెంటర్, బస్టాండ్, కొండల్‌రావు బంగ్లా మీదుగా భారీ పోలీస్‌బందోబస్తు మధ్య రథ యాత్ర వాసవికన్యకాపరమేశ్వరి దేవాలయానికి రాత్రికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో స్వర్ణరథ నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పానగంటి మల్లయ్య, వనపర్తి మురళి, కోశాధికారి వాస వెంకటేశ్వర్లు, కార్య నిర్వాహక కార్యదర్శి రాచమళ్ల వెంకటేశ్వర్లు, మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, చీదెళ్ల వెంకటేశ్వర్లు, కొత్త సుబ్బారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్‌యాదవ్, ఏటి కృష్ణ, గుండాల అంజయ్యయాదవ్, వస్కుల సుధాకర్, నీల బుచ్చయ్య, గుద్దేటి జంగయ్య, అయ్యప్పస్వామి దేవాలయ గురుస్వామి చంద్రమౌళి స్వామి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టిసారించాలి



వినతిపత్రాలు తీసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ (కలెక్టరేట్), కట్టంగూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకొని, అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కుక్కల బెడద అధికంగా ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, పారిశుధ్యంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. మొత్తం 69 ఫిర్యాదులు రాగా, అందులో రెవెన్యూశాఖకు చెందినవి 37 ఉన్నాయి. ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామోత్సవ్ క్రీడల వాల్‌పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా, జిల్లా కేంద్రంలోని ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ మొక్క నాటారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆమె వెంట జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి ఉన్నారు. కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. అన్నం మెత్తగా ఉండటాన్ని పరిశీలించి సరిగా వండాలని సూచించారు. కచ్చితంగా మెనూ పాటించాలని ఆదేశించారు. వంటగది, డైనింగ్‌హాల్‌కు ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, ఉన్నారు.

న్యాయం చేయండి



మా గ్రామంలో సర్వే నెంబర్ 43లో నాకు 4.15 ఎకరాల భూమి ఉంది. 1968లో ఎన్నెస్పీ కాల్వల కోసం 3.15ఎకరాల పొలం కోల్పోయా. అధికారులు చేసిన తప్పిదంతో కేవలం పదిన్నర గుంటల భూమి కోల్పోయినట్లు రికార్డుల్లో నమోదైంది. దీనిపై కొంతకాలంగా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం జారీ చేసిన అవార్డు కాపీని చూపించారు. కోర్టును ఆశ్రయించాలని అధికారులు సలహాలు ఇస్తున్నారు. చేయని తప్పుకు నేనెందుకు కోర్టుకు వెళ్లాలి. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించి తగిన న్యాయం చేయాలి.

- జి.అంజిరెడ్డి, వీర్లపాలెం, దామరచర్ల

ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి



ధర్నాలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ (కలెక్టరేట్), ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకునే సందర్భంగా పోషం ట్రాకర్ యాప్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన ఫేస్ క్యాప్చర్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీడబ్ల్యూవో కృష్ణవేణిలకు వినతి పత్రాలు అందజేశారు. ఐసీడీఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు పేద ప్రజలకు తీవ్రమైన కష్టం కలు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, బొందు పార్వతి, విజయలక్ష్మి, మణెమ్మ, ప్రమీల, సరిత, దాడి అరుణ, పద్మ, జ్యోతి, చంద్రమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సన్నిహిత బోధన జరగాలి

టీఎల్‌ఎంతో విద్యార్థులకు ఉపయోగం



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): టీఎల్‌ఎం (టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్)తో వెనకబడిన విద్యార్థులు చదువులో రాణిస్తారని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో టీఎల్‌ఎం మేళాను ప్రారంభించారు. పెద్దవూర, వెల్మగూడెం, పులిచర్ల, చలకుర్తి, నాగార్జున సాగర్ కాంప్లెక్స్ పరిధిలో 39 ప్రాథమిక పాఠశాలలు, మూడు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించిన టీఎల్‌ఎం మేళాలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు కాస్ట్ మెటీరియల్స్‌తో విద్యార్థులకు విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు గణితం, తెలుగు, ఆంగ్లం, ఈవీఎస్ సబ్జెక్టుల్లో ఈ పరికరాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తే నిష్ణాతులవుతారన్నారు. కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, పబ్బు యాదగిరిగౌడ్, ఊరె వెంకన్న, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి



చిట్యాల మండలం ఉరుమడ్లలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి

చిట్యాలరూరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్లలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు బోయ రాములు, ఉయ్యాల మల్లేష్, బోయ లక్ష్మయ్య, జన్నపాల యాదదయ్య, వసుకుల శంకర్, జన్నపాల రాంబాబు, వడ్డెపల్లి ప్రభాకర్, మర్రి విజయ్ అమిత్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతోందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, నివాసాలకు 200ల యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోందన్నారు. దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల రైతుల రుణాలను మాఫీ చేశారని, పెట్టుబడి సాయాన్ని అందించారని ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10లక్షల వరకు పెంచారని ఇవే కాకుండా మరెన్నో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పల్లపు బుద్దుడు, జన్నపాల శ్రీను, కురుపటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు శిక్షణ

మిర్యాలగూడటౌన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వ భాగస్వామ్యంతో పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు మెరుగైన జీవన పరిస్థితులను కల్పించడంపై మునిసిపల్ కమిషనర్లకు అవగాహన, శిక్షణ నిర్వహిస్తున్నారు. మద్రాస్ ఐటీలో నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌కు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌లో మునిసిపల్ కమిషనర్లతో పాటు ఇంజనీరింగ్ విభాగాల్లో విధులు నిర్వహించే అధికారులు తరలివెళ్లారు.

ఈదమ్మ ఆలయ పునర్నిర్మాణ పూజలు

డిండి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డెరగూడెం గ్రామంలో ఈదమ్మ దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి గ్రామస్థులు సోమవారం పూజలు నిర్వహించారు. వడ్డెరుల ఆరాధ్యదైవమైన ఈదమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి గూడెం వాసులు హోమం నిర్వహించారు. పాత దేవాలయం నుంచి ఈదమ్మ విగ్రహాన్ని బయటకు తీశారు. ఈ కార్యక్రమంలో ఒర్సు ముత్యాలు, మాజీ ఎంపీటీసీ అంజయ్య, శ్రీను, వెంకటయ్య, వెంకటేష్, రమేష్, సంజీవ, లక్ష్మీనారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడటౌన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్ష, కార్యదర్శులు దాసరి వెంకటరత్నం, కటియం రమేష్ అన్నారు. పట్టణంలోని సంఘ భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సంస్థలో దీర్ఘకాలికంగా నూతన నియామకాలు జరకపోవడంతో ఉద్యోగులపై అదనపు భారం పడుతోందన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో డిపో మేనేజర్లకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు భాగ్యరాజు, మెర్సీ, హతిరాం నాయక్, రాజేష్ పాల్గొన్నారు.

ఎడమకాల్వకు నీటి లెవల్‌ను పెంచాలి

వేములపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఎడమకాల్వ పై ఉన్న ఎత్తిపోతలు, మేజర్, తూముల కు నీటిని సరఫరా చేసేందుకు కాల్వలకు నీటి లెవల్ పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధరరెడ్డి కోరారు. మండల పరిధిలోని ఎత్తిపోతల కింద పంట పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయనే సాకుతో ఎన్నెస్పీ అధికారులు ఎడమకాల్వకు నీటి విడుదలను తగ్గించారని అన్నారు. దీంతో ఎత్తిపోతల పరిధిలోని పొలాలకు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు బొమ్మగాని ఎల్లయ్య, వడ్డెగాని సైదులు, వెంకన్న, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు

వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలి



సమావేశంలో మాట్లాడుతున్న డివిజన్ అధ్యక్షుడు నర్సయ్య

మిర్యాలగూడ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఆస్తుల క్రయ, విక్రయాల్లో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలని అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య అన్నారు. పట్టణంలోని టీఎన్ఆర్ గార్డెన్‌లో సోమవారం తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మకానికి వచ్చిన ఆస్తుల వివరాలు పూర్తిగా తెలుసుకుని, డ్యాకుమెంట్లు పరిశీలించిన నిర్ధారించుకున్న తర్వాతే విక్రయించే చర్యలకు పూనుకోవాలని సూచించారు. ఏజెంట్ల భద్రత కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్‌రెడ్డి, అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లింగంపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షులు నీలం అంబాబాబు, లావురి దేశీరాం, ఆంజనేయలు, ప్రధాన కార్యదర్శులుగా పసుపులేటి శ్రీనివాసరావు, సాధిక్, యాదయ్య గౌడ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు యుగేందర్, దాసరాజు, దేశీరాం, మాధవరెడ్డి, వెంకట్, డివిజన్ పరిధిలోని ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గాజాలో యుద్ధాన్ని ఆపాలి



దేవరకొండలో మానవహారం నిర్వహిస్తున్న నాయకులు

దేవరకొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): పాలస్తీనా దేశంలోని గాజాలో యుద్ధాన్ని ఆపాలని జమాయత్ ఫులేమా ఏ హింద్ ఇస్రా హే కమిటీ నాయకుడు మహ్మద్ జావిద్ హుస్సేన్ హస్ని డిమాండ్ చేశారు. గాజాలో జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలకు సంఘీభావంగా దేవరకొండలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఎదుట మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజాలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధాలను ఆపి శాంతిని కోరుకోవాలని సూచించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సిరాజ్‌ఖాన్, సయ్యద్ మౌలానా, మజీద్ మౌలానా, యూనుస్, ఇలియాజ్, నజీర్ మౌలానా, ఖాజామైనుద్దీన్, సీపీఎం నేతలు వెంకటయ్య, ఇస్మాయిల్, నజీర్ పాల్గొన్నారు.

వెనిగండ్ల పాఠశాలకు దాతల చేయూత

నిడమనూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెనిగండ్ల ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పలువురు దాతలు చేయూతనందిస్తున్నారు. దాతల చేయూతతో పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. పాఠశాల అభివృద్ధికి హెచ్ఎం రుక్మారెడ్డి సహ ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేస్తుండటంతో విరాళాలు అందించేందుకు పలువురు ముందుకొస్తున్నారు. పాఠశాలకు గ్రామ సేవా సమితి వాట్సాప్ గ్రూప్ ద్వారా రూ.40వేలు, హెడ్మాస్టర్ స్నేహితులు రూ.30 వేలు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ఇసురాది వెంకటేశ్వర్లు రూ.20 వేలు విరాళం అందించారు. అంతేకాకుండా విద్యార్థులకు టైలు, బెల్టుల కోసం హెడ్మాస్టర్ రూ.4వేలు, పిల్లలకు బహుమతుల కోసం టీచర్లు రూ.2వేల చొప్పున విరాళాలు అందజేశారు.

యూరియా వినియోగం పెరిగింది

(5వ పేజీ తరువాయి)

తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి నానో యూరియాను ఎలా పిచిరాకీ చేయాలో ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. దీంతో రైతులు క్రమంగా నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు. నానో యూరియా వాడకంతో పంటల అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

రైతులకు సరిపడా యూరియా : పి. శ్రవణ్‌కుమార్, జేడీఏ

జిల్లాలో ప్రస్తుతం 2,600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇప్పటికే 44వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు కొనుగోలు చేశారు. రెండు రోజుల్లో వెయ్యి టన్నుల యూరియా జిల్లాకు రానుంది. నెలఖరులోగా మరో 4వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వస్తుంది. రైతులు వారి అవసరాలకు అనుగుణంగా ముందుగానే యూరియాను కొనుగోలు చేసుకోవడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. సెప్టెంబరు మాసం నుంచి మరో 21 వేల యూరియా అందుబాటులోకి వస్తుంది.

యూరియా కొరత లేదు : ఇలా త్రిపాఠి, కలెక్టర్

జిల్లాలో యూరియా కొరత లేదు. ఇప్పటికే సుమారు 70శాతం మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారు. జిల్లాలో ప్రణాళిక ప్రకారం యూరియాను రైతులకు అందిస్తున్నాం. నానో యూరియా వాడకంతో వరి, కూరగాయల పంటలో మంచి దిగుబడి వస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తాయి. ఇప్పటి వరకు జిల్లాలో రైతులు 24వేల లీటర్ల నానో యూరియాను కొనుగోలు చేసి వినియోగించారు. ఇంకా 40వేల లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉంది.

తారు కొట్టుకుపోయి..గుంతలు పడి

▸▸ త్రిపురారం మండలంలో అధ్వానంగా మారిన రహదారులు ▸▸ దశాబ్దాలుగా పట్టించుకోని పాలకులు ▸▸ ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



మండలంలోని రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దశాబ్దాలుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో చాలా తారు కొట్టుకుపోయి.. పెద్దగుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు బాగా లేకపోవడం తో వాహనాలు దెబ్బతినడంతో పాటు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా రహదారుల అభివృద్ధి మాత్రం చేపట్టడం లేదు..

- (ఆంధ్రజ్యోతి-త్రిపురారం)

మండలంలోని దుగ్గేపల్లి నుంచి జి. అన్నారం వెళ్లే రహదారి కంకర తేలి పెద్ద గోతులతో చాలా ప్రమాదకరంగా మారింది.. సుమారు 3 కిలోమీటర్ల దూరం ఉన్న రహదారిలో పదేళ్ల క్రితం కంకర, మట్టి పోసి వదిలేశారు.. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రహదారికి కనీస మరమ్మతులు చేపట్టలేదని ప్రయాణికులు చెపుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనం వెళ్లలేని దుస్థితి ఏర్పడింది.. చెట్లతో నిండిపోయి రహదారి ఇరుకుగా మారడంతో పా టు మలుపులు ఉండటంతో వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. దుగ్గేపల్లి వరకు రహదారి ప్రమాదకరంగా ఉండటంతో వేంపాడు మీదుగా పది కిలోమీటర్లు చుట్టు తిరిగి త్రిపురారం వెళ్లాల్సి వస్తుందని, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్ని విన్నపాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డొంకను తలపిస్తున్న కంపాసాగర్, బెజ్జికల్

ముకుందాపురం సుమారు 2 కిలోమీటర్ల దూరం ఉన్న కంపాసాగర్ వెళ్లే రహదారి డొంక రహదారిని తలపిస్తోంది. సుమారు సుమారు 15ఏళ్ల క్రితం తారు రహదారి వేశారు. అప్పట్లో నాసిరకం పనులతో ఏడాదికే పూర్తిగా దెబ్బతింది.. ప్రస్తుతం మట్టి రహదారిగా మారి పెద్ద గోతులతో వాహనాలు ముందుకు సాగని దుస్థితి ఏర్పడింది..రహదారి చా లా ఇరుకుగా ఉండటంతో వాహనాలు తరచు మరమ్మతులు గురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నా రు. త్రిపురారం నుంచి బెజ్జికల్, మర్రిగూడెం వరకు 3 కిలోమీటర్ల వరకు ఉన్న రహదారి అధ్వానంగా ఉంది.. రెండు చెరువుల కట్టల మీదుగా వెళ్లాల్సి రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రహదారులను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముకుందాపురం-తిప్పర్తి రోడ్డు

జడ్చర్ల-కోదాడ ప్రధాన రహదారి నుంచి నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి అనుసంధానంగా ఉన్న రహదారి ఇది. సుమారు పది గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్తోంది. సింగిల్ రహదారిలో ప్రమాదకర మలుపులు ఉండటంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. తారు మొత్తం కొట్టుకుపోవడంతో పాటు గోతులు ఏర్పడ్డాయి. ముకుందాపురం వద్ద ఉన్న ఎడమ కాల్వపై ఉన్న వంతెన యాభై ఏళ్ల క్రితం నిర్మించారు. కేవలం ఒకే వాహనం వెళ్లే విధంగా ఇరుకుగా ఉండటంతో పాటు పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరి ఎపుడు కూలుతుందో అన్నా చందంగా తయరయింది. కనీసం 40 నిమిషాల్లో ఈ రోడ్డులో గమ్యం చేరాల్సి ఉండగా గంటన్నర పడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు.

చాలా ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామానికి వచ్చే రహదారి సరిగా లేక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. వర్షం వస్తే వాహనాలు జారిపోయి ప్రమాదాలు జరగడం సర్వసాధారంగా మారింది. గ్రామం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సరైన రహదారి వసతి ఏర్పాటు లేదు.. త్రిపురారం వెళ్లాలంటే దుగ్గేపల్లి రహదారి మీదుగా కాకుండా వేంపాడు మీదుగా చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుంది.. అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది.

- చిత్రం నరేష్, జి.అన్నారం

రహదారులు అభివృద్ధి చేయాలి



మండలంలో చాలా రహదారులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. తారు కొట్టుకు పోయి గుంతల తో మట్టి రహదారిగా మారి పోయి ఇబ్బందులు పడుతు న్నాం ఈ రహదారులపై నిత్యం వాహనాల రద్దీ ఉంటున్నా.పట్టించుకునే వారే కరువయ్యారు. రహదారులు బాగా లేక వాహనాలు తరచు మరమ్మతులకు గురవుతున్నా యి. ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారులు అభివృద్ధి చేయాలి.

- మేదరి సైదులు, కంపసాగర్

18 గ్రానైట్ లారీల పట్టివేత

నాగార్జునసాగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాచవరం నుంచి మహారాష్ట్రకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న 18 లారీలను సోమవారం నాగార్జునసాగర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు మైనింగ్ అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో మైనింగ్ అధికారి బాబు తన సిబ్బందితో వచ్చి గ్రానైట్ లారీలను పరిశీలించారు. లారీలు ఎక్కడకు ఏ మైనింగ్ నుంచి గ్రానైట్ వెళ్తున్నాయని ఆరా తీస్తున్నారు. లారీల్లో వెళ్తున్న గ్రానైట్ అక్రమమని విచారణలో తేలితే కేసు నమోదు చేస్తామని జిల్లా మైనింగ్ అధికారులు తెలిపారు.

మా స్కూలు వైపు రోడ్డు నిర్మించండి సారూ

● మునిసిపల్ కమిషనర్‌కు ఓ బాలుడి వినతి

నాగార్జునసాగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మా స్కూల్‌కు పోయే రోడ్డును నిర్మించండి సారూ అంటూ ఓ బాలుడు నందికొండ మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నందికొండ మునిసిపాలిటీ లో 4వ వార్డులో ఉన్న ఇండియన్ ప్రినెసెస్ అనే ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే దారి కంకర తేలి గుంతలమయంగా మారింది. వానాకాలం కావడంతో గుంతల్లో నీళ్లు నిలబడి పాఠశాలకు వెళ్తుంటే పక్కనే వెళ్లే వాహనాల వల్ల దుస్తులపై నీళ్లు పడుతున్నాయని, అలాగే గుంతల్లో దోమల కారణంగా జ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న రోహిత్ అనే విద్యార్థి తన తండ్రి శివశంకరాచారి సహాయంతో వినతిపత్రం తయారు చేయించాడు. ఈ దారిలో సీసీ రోడ్డును నిర్మించాలని బాలుడు వినతిపత్రాన్ని సోమవారం నందికొండ మునిసిపల్ కమిషనర్‌కు అందజేశారు.

తెలంగాణ పౌరుషం సర్వాయి పాపన్న

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, దేవరకొండ, కొండమల్లేపల్లి, చింతపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పీడిత ప్రజల పక్షాన మొఘల్ పాలకుల, జమీందార్ల నిరంకుశ వైఖరిపై కత్తిదూసిన తెలంగాణ పౌరుషం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పాపన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అసాధారణమైన యుద్ధనీతితో సుబేదార్లను మట్టి కరిపించి గొల్కొండ కోటపై జెండా ఎగురవేసి బహుజన రాజ్యాన్ని స్థాపించిన సాహసి పాపన్న అని కొనియాడారు. పాపన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, నాయకులు బెల్లంకొండ హరికృష్ణ, స్కైలాబ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్‌గౌడ్, బసవయ్యగౌడ్, పందిరి రామకృష్ణ, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ ప్రజలంతా సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్ మురళి, ఈశ్వరాచారి, తోట వెంకటేశ్వర్లు, బాసాని గిరి, దైద సత్యం, దుర్గయ్య, రవినాయక్, నాయకులు పాల్గొన్నారు.

● దేవరకొండ మండలంలోని తాటికోలులో నిర్వహించిన కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బహుజనులందరినీ ఐక్యం చేసి రాజ్యాధికారం కోసం పోరాడిన మొదటి వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు విజయ్, జూలూరి వేణు, కాటం గౌడ్, శ్రీశైలం, బాలస్వామి, ఎరుకల అశోక్ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీసీ ఐక్యకుల సంఘాల వేదిక ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు పందుల కోటయ్యగౌడ్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, వేమన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● చింతపల్లి మండలంలోని తక్కళ్లపల్లిలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్, పోతగోని రామస్వామిగౌడ్, ముద్దం రవీందర్‌గౌడ్, మల్లేష్ గౌడ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆసక్తిని పెంచే బోధన అవసరం



మిర్యాలగూడ : టీచర్లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఈవో

మిర్యాలగూడటౌన్, చింతపల్లి, తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ఆసక్తిని పెంచే బోధన అవసరమని, పఠనాసక్తిని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో లావూరి బాలు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బోధన, అభ్యసన ప్రక్రియలను మరింత సమర్థవంతంగా చేసేందుకు టీఎల్ఎం శిక్షణ దోహదపడుతుందన్నారు. పట్టణంలో జరిగిన టీఎల్ఎం మేళాకు 60 పాఠశాలల నుంచి 75 ప్రాజెక్టులు రావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మంగ్యానాయక్, గెజిటెడ్ హెడ్మాస్టర్లు ధర్మానాయక్, కరుణాకర్‌రెడ్డి, మంగ్లా, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

● చింతపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో ఎస్.అంజయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. మండలంలోని కుర్మపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 34 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బోధన సామగ్రిని ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పద్మచారి, కృష్ణమ్మ, రమావత్ లక్ష్మి, నాగేశ్వర్‌రావు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ, పీఆర్‌టీయూ సెక్రటరీ బి.శ్రీనివాస్, టీపీయూఎస్ అధ్యక్షుడు ఎస్.వేణుగోపాల్, కుర్మపల్లి మాజీ సర్పంచి బొడ్డు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో మండలస్థాయి టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ టీఎల్ఎం ద్వారా విద్యార్థులకు ఎంతగానో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తహసీల్దార్ అనిల్, ఎంపీడీవో భిక్షంరాజు, ఎస్ఐ వీరశేఖర్ వివిధ సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన సామగ్రిని పరిశీలించి మొదటి పది స్థానాల్లో నిలిచిన పాఠశాలలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సుహాసిని, అరుణకుమారి, శ్రీనివాస్, సోషల్ వర్కర్ పగడాల సైదులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మొక్క పరశురాంగౌడ్, ఎరనాగుల సైదు లు, సైదిరెడ్డి, వినయ్‌కుమార్, రాజేష్, వెంకటేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు



కొండమల్లేపల్లిలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

● గ్రామదేవతలకు నైవేద్యం సమర్పణ ● పలుచోట్ల వనవాసం

కొండమల్లేపల్లి, చింతపల్లి, నాగార్జునసాగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు మండలాల్లో శ్రావణమాసం పురస్కరించుకొని సోమవారం గ్రామదేవతలకు మహిళలు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా బోనాలను డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. మరికొందరు వనవాస కార్యక్రమాన్ని చేపట్టారు.

● కొండమల్లేపల్లిలో ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు భరత్‌కుమార్, శేఖర్, మహిళలు పాల్గొన్నారు.

● చింతపల్లి మండలంలోని గొడకొండ్లలో గౌడ కులస్థులు కంఠమహేశ్వర స్వామికి బోనాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గొల్లపల్లిలో కాటమయ్య బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎరుకుల వెంకటయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు జటావత్ హరినాయక్, కొండల్ యాదవ్, నాయకులు జహంగీర్, రియాజ్‌పాష రవి పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్ మునిసిపాలిటీలో 6వ వార్డులు చెందిన ప్రజలు వనభోజనాలకు వెళ్లారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించి యాటలను, కోళ్లను బలిచ్చారు. వార్డు వాసులు అందరు వనభోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణివిక్రం, గురవయ్య, మునిలయ్య, కనకయ్య, ప్రసాద్, ఏడుకొండలు, మట్టయ్య, నరేష్, సైదులు, విష్ణు, మురళి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : బాలునాయక్



దేవరకొండ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ మునగాలకొండల్‌రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరిగోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునమాధవరెడ్డి, ఆలంపల్లి నర్సింహ, డాక్టర్ వేణుధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరా ఓ నిఘా నేత్రం : డీఎస్పీ



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరా ఓ నిఘా నేత్రమని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారి కూడళ్లు, రద్దీ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణీకరణ విస్తరిస్తున్న క్రమంలో నిఘాను బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో 48 సీసీ కెమెరాలు ఉండగా నూతనంగా మరో 38 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. వాహనాల రాకపోకలను పసిగట్టడంతో పాటు నేరాలను అదుపులోకి తెచ్చేందుకు, నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాల పుటేజీలు పోలీస్‌శాఖకు ఉపకరిస్తాయన్నారు. ఆయన వెంట టూటౌన్ సీఐ సోమనర్సయ్య ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆపద సమయాల్లో మంజూరు చేసే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు చెందిన 25 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడిన సామాన్య ప్రజలు ప్రైవేటు వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశ్యంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ బాణావత్ లలిత, మాలె సత్యంరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

మిర్యాలగూడటౌన్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లిరెడ్డి భీమార్జున్‌రెడ్డి అన్నారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన ఎన్‌సీసీ ఎంపిక కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల్లో కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపడం హర్షనీయమన్నారు. ఎంపికకు హాజరైన 31 (టీ) బెటాలియన్ అధికారి సుబేదారి మేజర్ మాధవరావు మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, అంకితభావం, సేవాతత్వ గుణాలను నింపుతుందన్నారు. క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందని, దేశానికి సేవ చేసే అవకాశం కల్పిస్తుందన్నారు. ఎన్‌సీసీ ఎంపిక కార్యక్రమంలో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఆహ్వానించదగినదన్నారు. కార్యక్రమంలో కళాశాల సీటీవో డాక్టర్ నరేష్ గుమ్మడి, అధికారులు మల్లయ్య, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : వార్-2, వెంకటేశ్వర: మహావతార్ నరసింహ రాఘవ: కూలీ, విక్రోస్: కూలీ, వార్-2,కింగ్‌డమ్ దేవరకొండ : మనోజ్ : వార్ 2 మైత్రి వెంకటేశ్వర : మహా అవతార్ నర్సింహ